RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 63 పేజీలు: 08 సోమవారం18 ఆగస్ట్ 2025



## బీఆర్ఎస్ లో నాలుగు ముక్కలాట

ప్రజా గొంతుక డెస్క్ మరికొద్ది ఏళ్లలో గులాబీ పార్టీ ముఖచిత్రం కూడా ఎవరికీ గుర్తు కూడా ఉండదనిటీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌లో అంతర్గతంగా "నాలుగు ముక్కలాట" జరుగుతోందని ఎద్దేవా చేసారు. కేటీఆర్, కవితల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల పార్టీ బలహీనపడుతోందని ఆరోపించారు. ఈ అంతర్గత విభేదాలను అదునుగా భావించి, మాజీ మంత్రి హరీష్ రావు పార్టీలో తన స్థానాన్ని బలోపేతం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఈ వివాదాలన్నీ భరించలేక కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమైనట్లు ఎద్దేవా చేసారు.



## కాళేశ్వరంపై మరో కుట్ర..

ప్రజా గొంతుక డెస్క్ కాళేశ్వరం మోటర్లను నాశనం చేసే కుట్ర జరుగుతోందన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. మోటర్లను నాశనం చేసి అది.. బీఆర్ఎస్‌పై నెపం వేసే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ మధ్య విభేదాలు ఉంటే మీరు మీరు చూసుకోండి.. కాళేశ్వరంపై బురద రాజకీయాలు మానుకోండి అంటూ ఘాటు విమర్శలు చేశారు.




## రాహుల్‌గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర

ప్రజా గొంతుక డెస్క్ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ "ఓటర్ అధికార్ యాత్ర" ను ఆగస్టు 18 నుంచి ప్రారంభించబోతున్నారు. ఆదివారం సాసారాం నగరం నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర 16 రోజుల పాటు, 1,300 కి.మీ. దూరం, 20 జిల్లాల మీదుగా కొనసాగతుంది. ప్రజాస్వామ్య హక్కు అయిన "ఒక వ్యక్తి – ఒక ఓటు"ను రక్షించడమే ఈ యాత్ర ప్రధాన లక్ష్యం అని కాంగ్రెస్ ప్రకటించింది.

# ఊహాజనిత ఫ్యూచర్ సిటీకి ఫ్యూచర్ లేదు

ప్రజా గొంతుక డెస్క్ సీఎం రేవంత్ రెడ్డి పదే పదే చెప్పిన ఊహాజనిత ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ ఫార్మా సిటీ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు.కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫార్మా సిటీ ప్రాజెక్టును రద్దు చేసి, దాని స్థానంలో ఫ్యూచర్ సిటీ అనే అవాస్తవ, ఊహాజనిత ప్రాజెక్టును ప్రవేశపెట్టారని దుయ్యబట్టారు. ఇది నిర్లక్ష్య నాయకుడు రాష్ట్రాన్ని పాలిస్తే ఏమవుతుందో దానికి ఫ్యూచర్ సిటీ ప్రచారం ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు





## లైసెన్స్డ్ సర్వేయర్లకు రెండవ విడత శిక్షణ

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో లైసెన్స్ సర్వేయర్ల సేవలను అక్టోబర్ 2వ గాంధీ జయంతి నాటికి అందుబాటులోకి తీసుకువస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఇప్పటికే ఇందుకు సంబంధించి మొదటి విడత సర్వేయర్ల శిక్షణ పూర్తయిందని, రెండవ విడత శిక్షణ 23 జిల్లా కేంద్రాల్లో ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులు ఆయా జిల్లాల్లో 18వ తేదీ ఉదయం 10 గంటల లోపు సర్వే విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ కు రిపోర్ట్ చేయాలని ఆయన సూచించారు. లైసెన్స్ సర్వేయర్ల నియామకంపై ఆదివారం అధికారులతో సమీక్ష నిర్వహించారు



## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్

ప్రజా గొంతుక డెస్క్ ఎన్టీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగి సీపీ రాధాకృష్ణన్‌ను ఎంపిక చేశారు. ప్రస్తుత మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్న సీపీ రాధాకృష్ణన్.. స్వస్థలం తమిళనాడుసీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేస్తూ బీజేపీ పార్లమెంటరీ బోర్డు మీటింగ్‌లో నిర్ణయం తీసుకున్నారు. బీజేపీ పార్లమెంటరీ బోర్డు మీటింగ్ అనంతరం సీపీ రాధాకృష్ణన్ ఎంపికపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మీడియాకు స్పష్టం చేశారు.



## కాంగ్రెస్ కు ఆనాడే చెప్పాము..

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగోలేదని అందువల్ల కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చేటప్పుడు జాగ్రత్త పడాలని ఎన్నికలకు ముందే కాంగ్రెస్ కు  చెప్పామని టీజేఎస్ చైర్మన్ కోదండరాం హాట్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు వాళ్ల పార్టీలో అంతర్గత చర్చ ఉంటుందని దాని ప్రకారమే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటారన్నారు. అధికారంలోకి వచ్చే ముందే అప్పులు ఉన్నాయని తెలుసని ప్రకటనలు చేసే ముందే జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్నికలకు ముందు చెప్పామని ఇప్పుడు కూడా చెబుతున్నామన్నారు.

## చిరంజీవితో నిర్మాతల భేటీ

ప్రజా గొంతుక డెస్క్ ఫిల్మ్ ఛాంబర్, ఫెడరేషన్, నిర్మాతలు.. వీరంతా కలిస్తేనే సినిమా అనీ, తానెప్పుడు సినీపరిశ్రమ బాగుండాలనే కోరుకుంటానని,



సినిమాకు సంబంధించి నిర్మాతే కీలకమని, తన వంతుగా కార్మికులతో మాట్లాడతానని, ఇరువర్గాలకూ న్యాయం జరిగేలా చూస్తానని చిరంజీవి చెప్పినట్టు సి.కల్యాణ్ పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం18 ఆగస్ట్ 2025

# నేర్మట నుండి బంగారిగడ్డకు పోయే రహదారిని బీటి రోడ్డుగా మార్చాలి :

(ప్రజా గొంతు ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయనేర్మట నుండి బంగారిగడ్డకు పోయే రహదారిని బీటీ రోడ్డుగా మార్చాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. ఆదివారం చండూరు మండల




పరిధిలోని నేర్మట గ్రామంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో భాగంగా సిపిఎం సర్వే బృందంనేర్మట నుండి బంగారిగడ్డకు పోయే రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ రహదారి వెంట నడవాలంటే ప్రజలకు, రైతులకు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం వస్తే ఈ రోడ్డు బురద మయంగా మారుతుందని, రైతులు వ్యవసాయ భూముల దగ్గరికి వెళ్లాలంటే ఎప్పుడూ ఏమవుతుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారని ఆయన అన్నారు. గతంలో ఈ గ్రామంలో కొన్ని సిసి రోడ్లు వేసిన కూడా ఆ రోడ్లు గుంతల మయంగా మారాయని, అదేవిధంగా మురికి కాల్వలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఈ గ్రాములో ప్రధాన రహదారి వెంట కుక్కలు సైర్య విహారం చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. ఈ గ్రామం నుండి పుల్లెంల, లెంకలపల్లి, గొల్లగూడెం, బంగారుగడ్డ  రహదారులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, వెంటనే ప్రభుత్వం స్పందించి ఈ రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ గ్రామానికి గతంలో ఆర్టీసీ వారు ఉదయం 7 గంటలకు నల్లగొండకు పోయే విధంగా, మళ్లీ సాయంత్రం ఏడు గంటలకు ఈ గ్రామానికి విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కల్పించారు, కానీ అనివార్య కారణాల వలన ఆర్టీసీ బస్సును బంద్ చేయడంతో  విద్యార్థులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఈ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని, లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నారపాక శంకర్, ఈరటి వెంకటయ్య,బల్లెం స్వామి, బొమ్మరగోని యాదయ్య, కొత్తపల్లి వెంకన్న, గ్రామ ప్రజలు బొడ్డుపల్లి నరసింహ, బొడ్డుపల్లి లింగయ్య, బండమీది లక్ష్మయ్య, వట్టిపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూలు జిల్లా బీజేపీ నాయకులకు ఘన సన్మానం

ప్రజా గొంతుక :నాగర్‌కర్నూలు జిల్లా, ఆమనగల్: నాగర్‌కర్నూలు జిల్లా బీజేపీ కొత్త బాధ్యతలు స్వీకరించిన నాయకులకు ఆమనగల్ మున్సిపాలిటీలోని ఆలేటి నారాయణ ఫంక్షన్











హాల్‌లో ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. బీజేపీ ఆమనగల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోరటి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులుగా దండు శ్రీనివాస్, బోడ నరసింహ, జిల్లా కార్యదర్శిగా రాంభూపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా చెక్కల లక్ష్మణ్‌లను శాలువాలు కప్పి, పుష్పగుండ్లతో సత్కరించారు.  గోరటి నరసింహ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరూ ఐక్యంగా పనిచేయాలని, కేంద్ర, రాష్ట్ర స్థాయిలో బీజేపీ సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. దండు శ్రీనివాస్ మాట్లాడుతూ, బీజేపీ సిద్ధాంతాలను గ్రామీణ స్థాయిలో ప్రజలకు చేరవేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తామని, యువత, రైతులు, మహిళల సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు. బోడ నరసింహ మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధి కోసం అందరూ ఒక్కతాటిపై నడవాలని, స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ, బీజేపీ ప్రజాకర్షక విధానాలను ప్రతి గడపకూ తీసుకెళ్లే బాధ్యతను నిర్వహిస్తామని, కార్యకర్తల సహకారంతో పార్టీని బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. చెక్కల లక్ష్మణ్ మాట్లాడుతూ, పార్టీ అప్పగించిన బాధ్యతలను గౌరవిస్తూ, జిల్లాలో బీజేపీ జెండాను ఎగురవేసేందుకు కృషి చేస్తామని అన్నారు. దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసేందుకు స్థానిక నాయకులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. సూర్య కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, బీజేపీ జాతీయవాద సిద్ధాంతాన్ని ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని, సామాజిక సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజల్లో విశ్వాసం పెంచాలని పేర్కొన్నారు. శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, యువతను పార్టీలో చేర్చుకోవాలని అన్నారు. దుడ్డు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ, యువత సహకారంతో బీజేపీని బలోపేతం చేయడానికి కొత్త కార్యక్రమాలు చేపడతామని, స్థానిక సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. బైకని శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలను గ్రామీణ ప్రాంతాల్లో ప్రచారం చేయాలని, కార్యకర్తలు గడపగడపకూ వెళ్లి ప్రజలతో మమేకం కావాలని పిలుపునిచ్చారు.  జంతుక జనయ్య మాట్లాడుతూ, స్థానిక సమస్యల పరిష్కారంలో బీజేపీ కీలక పాత్ర పోషిస్తుందని, కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేయాలని కోరారు. నరేష్ చారి మాట్లాడుతూ, యువతను ఆకర్షించే కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. తోట మల్లేశ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ బలోపేతానికి ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. పద్మ అనిల్ ముదిరాజ్ మాట్లాడుతూ, మహిళలు, యువత సమస్యలను పరిష్కరించేందుకు బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని, కార్యకర్తలు ప్రజలతో నిరంతరం సంబంధాలు నిర్వహించాలని అన్నారు. రవి రాథోడ్, పద్మ ప్రశాంత్, చెక్కల సాయి, బైకని అశోక్, నరేందర్ రాథోడ్, సందీప్, బాలు, కృష్ణ, భారత్ గౌడ్, దేరంగుల రాజశేఖర్, ప్రవీణ్ రెడ్డి, నర్సింహ, వెంకటేశ్, ఆర్ఎం నర్సింహ, లండం మల్లేశ్, ఎఆర్ భారత్, గణేష్, బాలు నాయక్, లాలు నాయక్‌లు తమ ప్రసంగాల్లో బీజేపీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.  ఈ కార్యక్రమంలో జంతుక జనయ్య, నరేష్ చారి, తోట మల్లేశ్, పద్మ అనిల్ ముదిరాజ్, రవి రాథోడ్, పద్మ ప్రశాంత్, చెక్కల సాయి, బైకని అశోక్, నరేందర్ రాథోడ్, సందీప్, బాలు, కృష్ణ, భారత్ గౌడ్, దేరంగుల రాజశేఖర్, ప్రవీణ్ రెడ్డి, నర్సింహ, వెంకటేశ్, ఆర్ఎం నర్సింహ, లండం మల్లేశ్, ఎఆర్ భారత్, గణేష్, బాలు నాయక్, లాలు నాయక్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షంతో గుంతలలో నీరు పెద్ద షాపూర్ తండా రోడ్లు



రాజేంద్రనగర్, ఆగస్టు 17(ప్రజా గొంతుక )శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ తండా గ్రామపంచాయతీ పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన రూ.25 లక్షల నిధులు వృథా కాకుండా వెంటనే పనులు ప్రారంభించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మూడేళ్ల క్రితం నిధులు మంజూరైనప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటివరకు ఒక్క రోడ్డు కూడా నిర్మాణం కాకపోవడంతో గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలిచిపోవడం, దోమల విజృంభణతో అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం పొంచి ఉండటంతో స్థానికులు ఆందోళనలో ఉన్నారు.మంజూరైన నిధుల వివరాలుగత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పెద్ద షాపూర్ తాండాలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం కింది విధంగా నిధులు మంజూరు చేయబడ్డాయి:ఇందిరమ్మ కాలనీ: సభవాట్ నర్సింగ్ ఇంటి నుంచి ఎల్లని నర్సింహా గౌడ్ ఇంటి వరకు రూ.15 లక్షలు.గ్రామ కేంద్రం: జి.పి. బిల్డింగ్ నుంచి జే.చందు ఇంటి వరకు రూ.5 లక్షలు.బుర్జుగడ్డ తాండా: విష్లావత్ మంగ్య ఇంటి నుంచి మూడవత్ కృష్ణ ఇంటి వరకు రూ.5 లక్షలు.మొత్తం రూ.30లక్షల నిధులు మంజూరైనప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ పనులు ఇప్పటివరకు ప్రారంభం కాలేదు. దీంతో నిధులు రద్దయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. “మూడేళ్లుగా రోడ్ల నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నాం. అధికారుల నిర్లక్ష్యంతో గ్రామంలో అభివృద్ధి ఆగిపోయింది,” అని తండావాసులు ఆవేదన వ్యక్తం చేశారు.వర్షంతో రోడ్లపై నీళ్లు.. దోమల విజృంభణవర్షాకాలంలో గ్రామంలోని రోడ్లు కుంటుపడిన రోడ్లుగా మారి, నీరు నిలిచిపోతోంది. ఈ నీటిలో దోమలు విజృంభిస్తుండటంతో జ్వరాలు, వైరల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. “పిల్లలు, వృద్ధులు ఈ రోడ్లపై నడవడం కష్టంగా మారింది. దోమల కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. వెంటనే సీసీ రోడ్లు నిర్మించాలి,” అని స్థానిక మహిళలు వాపోయారు.





# చౌటుప్పల్ లో ఊర ముత్యాలమ్మ బోనాల ఉత్సవాలు



ప్రజా గొంతుక న్యూస్/ చైతన్య చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఊర ముత్యాలమ్మ ఆలయంలో బోనాల నైవేద్యాన్ని ఒడిబియ్యాన్ని సమర్పించి ప్రత్యేక పూజలో పాల్గొన్నతెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు ఈ కార్యక్రమంలో టెంపుల్ చైర్మన్ సంధగల్ల సతీష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, దండ అరుణ్ కుమార్, యాదవ్ సంఘ చైర్మన్ ఆవుల యేసు, చిలువేరు శ్రీశైలం,తొర్పునూరి రవి, సంధగల్ల కిరణ్, చింతకింది శ్రీనివాస్,మాజీ సర్పంచులు బోనాల  ఉత్సవాల్లో పాల్గొన్నారు

# ఆదిశిలా క్షేత్రాన్ని దర్శించుకున్న గద్వాల టౌన్ ఎస్ఐ కుటుంబ సభ్యులు



ప్రజాగొంతుక ప్రతినిధి(మల్దకల్)ఆగస్టు17 మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని గద్వాల పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతంగా పలికి దేవాలయంలోని ప్రత్యేక పూజలు చేశారు.తన పుట్టినరోజు సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం జరిగిందన్నారు.స్వామి వారి ఆశీస్సులు,ఆయురారోగ్యాలతో ఉండాలని అర్చకులు ఆశీర్వదించారు. ఎస్ఐకి కుటుంబ సభ్యులకు అరవిందరావు శేషవస్త్రంతో సన్మానించారు. ఈకార్యక్రమంలో చంద్రశేఖర రావు,పూజారులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# గాగిళ్ళాపుర్ లో ఆరోగ్య సర్వే.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:17:: మద్దూరు న్యూస్::గ్రామ ప్రజల యొక్క మానసిక ఆరోగ్య స్థితి, జీవనశైలి సమస్యలు, ఆరోగ్య అవగాహన స్థాయిని అంచనా వేయడం కోసం, చికిత్స అంతరాలను గుర్తించడానికి, ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్  బీబీనగర్ మరియు నిమ్హాన్స్ బెంగళూరు ఆధ్వర్యంలో, (నేషనల్ మెంటల్ హెల్త్ సర్వే 2) ప్రాజెక్టులో భాగంగా, సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, గాగిళ్ళాపుర్ గ్రామంలో, శనివారం మరియు ఆదివారం నాడు ఆరోగ్య సర్వే నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ప్రాజెక్ట్ ఇన్వెస్టిగేటర్స్ డాక్టర్ వామన్ కుల్కర్ని, డిపార్ట్మెంట్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్ ఫ్యామిలీ మెడిసిన్, మరియు డాక్టర్ సాయికుమార్ తిక్కా, మానసిక వైద్య విభాగం మార్గదర్శకత్వం వహించగా, మెడికల్ ఆఫీసర్ డాక్టర్, కె.రజిత పర్యవేక్షణలో సర్వే కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆరోగ్య సర్వేలో మానసిక ఒత్తిడి, డిప్రెషన్, వృద్ధాప్య సమస్యలు, మద్యపానం, మహిళల ఆరోగ్యం, పిల్లల పోషణ, వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. అదేవిధంగా ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ అవసరమైన చోట ప్రాథమిక వైద్య సలహాలను అందించామన్నారు. ఇట్టి కార్యక్రమం స్థానిక గ్రామ ఆశా వర్కర్ బాబాయ్ మరియు ఏ.ఎన్.ఎం జి.సుజాత సహకారంతో శనివారం మరియు ఆదివారం, రెండు రోజులు సర్వే విజయవంతంగా జరిగిందని తెలియజేశారు. మరియు అదేవిధంగా గాగిళ్ళాపుర్ గ్రామ ప్రజలు సానుకూలంగా స్పందించారని, ఈ ఆరోగ్య సర్వే ద్వారా అధికారులు సేకరించిన సమాచారం జాతీయ మానసిక ఆరోగ్య విధాన రూపకల్పనలో కీలకంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మానసిక సమస్యలకు 14416 టెలిమనస్ నెంబర్ గురించి వివరించారు, ఈ సర్వేలో బాగంగా గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్యం వివరాలను సేకరించిన వారిలో, గ్రేస్, వేణు మాధురి, రంజిత్ యాదవ్, శ్రీధర్, వెంకట్ రావు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఘనంగా బంజారాల కడవ పండగ



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర బంజారా కాలనీలో నేడు బంజారాల ప్రత్యేక సంప్రదాయ పండుగ "కడవ" ఘనంగా నిర్వహించబడింది. ఈ పండుగలో తండా నాయకులు, కర్బారీలు పెద్దలు, మహిళలు యువతీయువకులు పాల్గొని ఆనందంగా జరుపుకున్నారు.పండుగ సందర్భంగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి కోళ్ళతో బలి ఇచ్చి పంటలు బాగా పండాలని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థనలు చేశారు. స్త్రీలు సంప్రదాయ బంజారా వేషధారణలో పాల్గొని నృత్యాలు, పాటలతో పండుగ ఉత్సాహంగా సాగింది.తండా నాయకులు మాట్లాడుతూ కడవ పండుగ బంజారాల ఆచార విశ్వాసాల ప్రతీక అని ఈ తరహా సంప్రదాయ పండుగలు యువతకు పరిచయం చేస్తూ వారసత్వాన్ని కొనసాగించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సమాజ పెద్దలు కర్బారీ తండా ప్రజలు ఐకమత్యంతో పండుగను ఆనందంగా జరుపుకోవడం విశేషం.

# యధావిధిగా తిరిగి ప్రారంభించబడిన నాగులవంచ రైల్వే స్టేషన్



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు చింతకాని మండలం నాగులవంచ రైల్వే స్టేషన్ యందు నూతనంగా రైల్వే టికెట్ కౌంటర్ ను ఖమ్మం రైల్వే కమర్షియల్ సూపర్వైజర్ శ్రీనివాసులు ప్రారంభించారు. చుట్టుపక్కల గ్రామాలైన పాతర్లపాడు, నాగులవంచ, రైల్వే కాలనీ రామాపురం తదితర గ్రామాల ప్రజాప్రతినిధులు రైతులు కూలీలు, విద్యార్థులు ఉద్యోగులు ప్రయాణికులు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని టిక్కెట్లు తీసుకోవడం జరిగింది.నాగులవంచ స్టేషన్ రద్దును ఉపసంహరించుకొని యధావిధిగా స్టేషన్ కొనసాగింపునకు ఉత్తర్వులు ఇచ్చిన చీఫ్ కమర్షియల్ మేనేజర్ కి రైల్వే అధికారులకుకృతజ్ఞతలు తెలపడం జరిగింది.అలాగే ప్రతిరోజు వివిధ పనుల నిమిత్తం వెళ్లేటువంటి ప్రయాణికులు తప్పనిసరిగా టిక్కెట్లు తీసుకొని వెళ్లవలసిందిగా అభ్యర్థించినారు.విజయవాడ ఎర్రుపాలెం,మధిర బోనకల్, చింతకాని ఖమ్మం ,డోర్నకల్ కొత్తగూడెం తదితర ప్రాంతాలకు వెళ్ళేటటువంటి వారు తప్పనిసరిగా టికెట్లు తీసుకొని రైల్వే కి ఆదాయాన్ని పెంచి నాగులవంచ స్టేషన్నుకాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని వారు తెలిపారు.స్టేషన్ కొనసాగటానికి పెద్ద ఎత్తున వివిధ గ్రామాల నుంచి వచ్చి నిరసన తెలిపిన తో పాటు నిరసన తెలిపిన వివిధ గ్రామాల ప్రజలకు మరియు స్టేషన్ యొక్క అవశ్యకతను మీడియా ద్వారా ఉన్నత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వచ్చిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.నాగులవంచ రైల్వేస్టేషన్లో రాత్రి కరెంటు సౌకర్యం కల్పించాలని, రాత్రి ప్యాసింజర్ మరియు ఉదయం 6:30 గంటలకు వచ్చే ప్యాసింజర్ని కూడా పునరుద్ధరించాలని స్టేషన్కు బుకింగ్ క్లర్క్ ని నియమించాలని కోరుతూ కమర్షియల్ ఇన్స్పెక్టర్ ఖమ్మం వారికి వినతి పత్రం అందజేయడం జరిగింది . కార్యక్రమంలో పాతర్లపాడు మాజీ ఎంపీటీసీ బి ప్రసాద్ రావు ,మాజీ ఉపసర్పంచ్ తేలుకుంట్ల శ్రీనివాసరావు, నాగులవంచ మాజీ సర్పంచ్ ఆలస్యంనాగమణి రామాపురం మాజీ సర్పంచ్ తొండపు వేణు రైల్వే కాలనీ మాజీ సర్పంచి పరిటాల ఎలమంద రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చావా అరుణ్ కుమార్ కాంగ్రెస్ నాయకులుఆలస్యం బసవయ్య టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ మండల మండల బిజెపి నాయకులు కొండ గోపి మద్దినేని వెంకటేశ్వరరావు నాగులవంచ కాంగ్రెస్ నాయకులు వెచ్చ మంగపతి రావు టిఆర్ఎస్ నాయకులు కొల్లి బాబు రైల్వే కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంపల్లి శేషయ్య,టిఆర్ఎస్ నాయకులు కోప్పూరి నవీన్ స్వైరో అధ్యక్షులు శ్యాం ప్రసాద్నాగులవంచ ,పాతర్లపాడు గ్రామస్తులు పెద్దలు బొర్రా శేషగిరిరావు మద్దినేని నాగేశ్వరరావు తాళ్లూరు రాము, కరణం తిరుమలరావు గుత్తా రామారావు, కంచుమర్తి గోవర్ధన్ దామాల రవి నాగులవంచ కాలనీ గ్రామస్తులు ఆలస్యం నరేష్ బోడ లక్ష్మణ్ జగజ్జీవన్ రావు ప్రభుత్వ ఉపాధ్యాయులు నాగుల్ మీరా ఇమ్మడిశెట్టి నారాయణరావుగొట్టుముక్కల వెంకటేశ్వర్లుకొత్త మాస్ నరేష్ పాతర్లపాడు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన బోనకల్ మహిళలు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుప్రజలందరినీ సల్లంగా చూడాలని, పంటలు బాగా పండాలని బీపీ నాయక్ ప్రత్యేక పూజలుశ్రావణ మాసం సందర్భంగా పల్లెల్లో బోనాల సందడి మొదలైంది. గ్రామల్లో పండుగ వాతావరణం ఉట్టిపడుతోంది. బోనకల్ గ్రామంలో ఆదివారం గ్రామ దేవత ముత్యాలమ్మ బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు భారీగా క్యూ కడుతూ ఎంతో శ్రద్ద అసక్తుల్లతో బొడ్రాయి దేవత, తిరుపతమ్మ తల్లి, శ్రీ కృష్ణ భగవాన్ ను దర్శిస్తూ ముత్యాలమ్మ గుడికి బోనాలతో చేరుకున్నారు.అనంతరం పూనకాలు డప్పుచప్పుళ్ల నడుమ మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయాలకు వెళ్లి ప్రదక్షిణలు చేశారు. అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు.ఉదయం అమ్మవారికి రాష్ట్ర కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు చేశారు. బీపీ నాయక్ తనయ ఇషిక పరమేశ్వరన్ బోనమెత్తి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సతీ సమేతంగా నైవేద్యం సమర్పించి సల్లంగా చూడాలని, పంటలు బాగా పండాలని బీపీ నాయక్ వేడుకున్నారు.

# గణేష్ మండపాల వివరాలు నమోదు చేసుకోవాలి. యస్ ఐ




ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు గుర్రంపోడు మండలంలో గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తమ వివరాలను పోలీస్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని గుర్రంపోడు ఎస్ ఐ పసుపులేటి మధు సూచించారు గణేష్ ఉత్సవాలకు డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆయన కోరారు

# ప్రజలకు ఆధునిక వైద్య సదుపాయాలు అందించేందుకు కృషి



ప్రజా గొంతుక ప్రతినిధి మక్తల్:-17/08/2025మక్తల్‌లో 150 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి వాకిటి శ్రీహరిఈరోజు ఉదయం మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణంలో ఉన్న 150 పడకల నూతన ఆసుపత్రిని రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు మరియు మత్స్యశాఖ మంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీహరి గారు పరిశీలించారు.ఆసుపత్రి నిర్మాణ పురోగతిని సమీక్షిస్తూ, పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అత్యాధునిక వైద్య సదుపాయాలు అందేలా అధికారులను మంత్రి గారు ఆదేశించారు.

# శబరిమలలో పాదయాత్ర కరపత్రం సమర్పణ



ప్రజా గొంతుక. శంషాబాద్శబరిమల,స్వామి శరణం! స్వామియే శరణమయ్యప్ప!వచ్చే మాల దీక్ష సందర్భంగా పరశురామ క్షేత్రం నుండి నిర్వహించిన మహా పాదయాత్ర కరపత్రాన్ని ఆదివారం ఉదయం శబరిమల అయ్యప్ప సన్నిధిలో భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఈ సందర్భంగా వీరేందర్ రెడ్డి, మహేందర్ శివకుమార్ అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుని ఆశీర్వాదం పొందారు.వీరేందర్ రెడ్డి మాట్లాడుతూ మాల దీక్ష కోసం శబరిమలలో కరపత్రం సమర్పించడం పుణ్యకార్యం. స్వామి దర్శనంతో మా హృదయం ఆనందంతో నిండింది. స్వామి శరణం!" అని తెలిపారు.మహేందర్ శివకుమార్ మాట్లాడుతూ"పరశురామ క్షేత్రం నుండి శబరిమల వరకు పాదయాత్ర దివ్య అనుభవం. స్వామి సన్నిధిలో దర్శనం జీవితంలో మరపురాని క్షణం. స్వామియే శరణం అయ్యప్ప!" అని భక్తి భావంతో తెలిపారు.

# మొన్న సమస్యలు విన్న ఎమ్మెల్యే నేడు పరిష్కారం

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు



షాద్‌నగర్, ఆగస్టు 18 (ప్రజా గొంతుక):రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణం 9వ వార్డు బీర్లప్ప కాలనీ, జిహెచ్‌ఆర్ కాలనీ, కిషన్‌నగర్ రోడ్డులో ఎన్నాళ్లుగానో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇటీవల ప్రత్యక్షంగా విని తెలుసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఆదివారం వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. కాలనీల్లో ట్రాన్స్‌ఫార్మర్ పనులు స్టార్ట్ చేసి స్థానికులకు ఊరటనిచ్చారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ "మా సమస్యలు వెంటనే పట్టించుకుని పరిష్కారం చూపించిన శంకర్‌కు మా కృతజ్ఞతలు. నిజమైన ప్రజా నాయకుడిగా ఎప్పుడూ మాతోనే ఉంటాడన్న నమ్మకం వచ్చింది" అని తెలిపారు.తరువాత 6వ వార్డు సాయిబాబా కాలనీ, టీచర్స్ కాలనీల్లో పర్యటించిన ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడి "మీ సమస్యలు అన్నీ త్వరలోనే సాల్వ్ చేస్తాం, అభివృద్ధి పనులు ఆగవు" అని హామీ ఇచ్చాడు.9వ వార్డు సభ్యులు మాట్లాడుతూ"మా వార్డులో ఏళ్ల తరబడి ఉన్న ఇబ్బందులు ఇలా తక్షణమే పరిష్కారం కావడం చాలా ఆనందంగా ఉంది. అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్తున్న శంకర్ వల్లే ఇది సాధ్యమైంది. ప్రజల్లో నమ్మకం మరింత పెరిగింది" అని చెప్పారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు..మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి, కృష్ణ రెడ్డి, మహ్మద్ ఇబ్రహీం, శ్రీశైలం గౌడ్, కొప్పునూరి ప్రవీణ్, రజిత, ముబారక్ అలీ ఖాన్, మాధువల యాదవ్, రాజు నాయక్, నీరటి వాసు, ఖదీర్, రవితేజ, ఇసాక్, కృష్ణ రెడ్డి, రామన్ తేజ, శ్రీకాంత్, శ్రీను నాయక్, ప్రవణ్, కిరణ్, గంగమోని సత్తయ్య, సుదర్శన్, మంగ అశోక్, ప్రదీప్, శివ, వెంకన్న బాబు, చందయ్య, శ్రీనివాస్ తదితరులు.



# బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ ఆధ్వర్యంలో నూతన మండలాల కమిటీల ఎన్నిక

ప్రజా గొంతుక ప్రతినిధి మక్తల్:-17/08/2025 నారాయణ పేట జిల్లా మక్తల్ నిజకవర్గంలో ఆదివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు కెవి నరసింహ ఆధ్వర్యంలో నూతన మండల కమిటీలు వేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కమిటీ చంద్రశేఖర్ మరియు రాష్ట్ర కమిటీ నాయకులు జుట్ల నరేంద్ర మైనారిటీ కమిటీ జిల్లా నాయకులు అమీర్ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవి నరసింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం లో భాగంగా మక్తల్ అసెంబ్లీ పరిధిలో ఉన్న మండలాల కమిటీలు వేయడం జరిగింది అయన అన్నారుబహుజన సమాజ్ పార్టీ జనాభా ప్రతి పదికన పదవులు కానీ చిట్లు కానీ కేటాయించడంలో బహుజన సమాజ్ పార్టీ ముందు ఉంటుంది అని అయన అన్నారు జుట్ల నరేంద్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర లో నేడు ముఖ్యంగా బీసీ లా 42 రిజర్వేషన్ లా గురించి మాట్లాడటం విడ్డూరం అని ఏద్దేవా చేశారు ఇంతకు ముందు ఎన్నడూ మాట్లాడని ఎన్నడూ కూడా కాంగ్రెస్ పార్టీ మాట్లాడిన దకలలు లేవని అయన అన్నారు బండారి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలు గాలికి వదిలి ప్రజల సమస్యలు గాలికి వదిలింది అని అన్నారు అనంతరం మండలాల కమిటీలు వేయడం జరిగిందిఅమిర్ మాట్లాడుతూ భారత దేశంలో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించే ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని అయన అన్నారుమగనూర్ మండల అధ్యక్షులు గా ల్ నరసింహకృష్ణ మండల అధ్యక్షులు గా చేగుంట మారెప్పమక్తల్ మండల అధ్యక్షులు గా జె భేమేష్ఉట్కూర్ మండల అధ్యక్షులు గా ఎర్గెట్ పల్లి సంజీవ్నర్వ మండలం అధ్యక్షులు గా కట్ట నరసింహ గా ఎన్నుకోవడం జరిగింది ఈ మండల అధ్యకషులకు పార్టీ కండువా కప్పి పార్టీ లోకి మక్తల్ అసెంబ్లీ కమిటీ ఆహ్వానం పలుకడం జరిగింది ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కమిటీ నాయకులు వెంకటయ్య బస్వారాజ్ పరిషరాం మల్లికార్జున వెంకటేష్అలాగే మక్తల్ పట్టణ అధ్యక్షులు జి లక్ష్మన్ శాంతప్ప పుల్లయ్య రాజు రాములు వెంకటేష్ మల్లేష్ తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగిది

# ఘనంగా పోచమ్మ బోనాల పండుగ



ప్రజా గొంతుక న్యూస్ కాజిపేట్ మండల ప్రతినిధి మహేందర్ రెడ్డిహనుమకొండ జిల్లా కాజిపేట్ మండలం సోమిడి గ్రామంలో ఘనంగా ఆదివారం పోచమ్మ బోనాలు అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగినది పండుగకు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు బోనాలతో గుడి వద్దకు చేరుకొని ప్రత్యేకమైన భక్తి పూజలు నిర్వహించి పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సోమిడి 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు అనిత రెడ్డి నాయకులు మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం18 ఆగస్ట్ 2025

# రాజగోపాల్ రెడ్డి పై మాట్లాడే నైతిక అర్హత కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి లేదు


కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి సంస్థాన్ నారాయణపూర్ మండల నాయకుల హెచ్చరిక ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్10 ఏళ్లు అధికార పార్టీలో ఉండి మునుగోడు నియోజకవర్గానికి ఏమీ చేయలేని నిస్సహాయుడు ఈరోజు రాజగోపాల్ రెడ్డి పై అవాకులు చవాకులు పేలుతున్నారని.రాజగోపాల్ రెడ్డి పై అవాకులు చవాకులు పేలితే ప్రజలే రాళ్లదాడి చేస్తారని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని హెచ్చరించారు సంస్థాన్ నారాయణపూర్ మండల నాయకులు.అధికార పార్టీలో ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో జరిగిన అభివృద్ధిని, వచ్చిన నిధులను



తానే చేశానని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.మునుగోడు నియోజకవర్గన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు శ్రమిస్తున్న రాజగోపాల్ రెడ్డి పై మాట్లాడే నైతిక అర్హత కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి లేదన్నారు.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకవైపు రంగాల వారీగా అభివృద్ధి జరగడానికి నిధుల సమీకరణ, మరోవైపు పేద ప్రజల సంక్షేమంపై తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారులతో గంటలు గంటలు సమీక్షలు జరుపుతూ మునుగోడు అభివృద్ధి నమూనాను తయారు చేస్తున్న రాజగోపాల్ రెడ్డిని విమర్శించే స్థాయి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కాదని అన్నారు.తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ సామాజిక కార్యక్రమాలతో ప్రజల ఆధరాభిమానాలు పొందుతున్న రాజగోపాల్ రెడ్డి ని చూసి ఓర్వ లేక పోతున్నారని.ప్రజా సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా నిజమైన లబ్ధిదారులకే అందాలనే కృతనిచ్చేయంతో పనిచేస్తూ రాజగోపాల్ రెడ్డి పేద ప్రజలకు అండగా ఉంటున్నారన్నారు.మును గొడు నియోజకవర్గంలో అధికారుల బదిలీలకు డబ్బులు తీసుకున్న హీన చరిత్ర కూసుకుంట్లదని.. కంపెనీల దగ్గర కమిషన్లు తీసుకుని కాలుష్యాన్ని ప్రజలపైకి వదిలిన నువ్వు రాజగోపాల్ రెడ్డి గారి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.సంస్థాన్ నారాయణపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కరెంటోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో మండల నాయకులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని హెచ్చరించారు.

# తెలంగాణ సంస్కృతిక విలువలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయి.

మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ తెలంగాణ సాంస్కృతిక విలువలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో బోనాల మహోత్సవం సందర్భంగా పబ్బు రాజు గౌడ్, శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోనాల ఉత్సవాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల




ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. దేశ విదేశాలలో సైతం బోనాల జాతర జరుపుకుంటున్నారంటే అందుకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సాంప్రదాయాలే దానికి నిదర్శనం అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా బోనాల జాతర తెలంగాణలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలతో మునుగోడు నియోజకవర్గం లో ప్రజలను చల్లగా చూడాలని ఆయన వేడుకున్నారు. రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండే విధంగా అమ్మవారు చూడాలని అన్నారు. ఆ అమ్మవారి ఆశీర్వాదంతో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి – లక్ష్మి దంపతులు కలకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ మల్కాజిగిరి బాబు, నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్,పబ్బు రాజు గౌడ్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## చిలుకూరులో వివాహ శుభకార్యాలకు హాజరైన మండల నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ మధిర /ప్రతినిధి ఇరుగు పుల్లారావు రావిరాల శ్రీనివాసరావు –సీతామహాలక్ష్మి దంపతుల కుమార్తె సాయి ప్రియ – విఘ్నేష్ రిసెప్షన్ వేడుక హాజరైఅనంతరం ఇమ్మడి వీరయ్య వెంకటరాములు కుమారుడు ఇమ్మడి సంగమేశ్వర రావు – ఉమా నూతన దంపతుల వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మాజీ సర్పంచ్ పులి బ%శీ%డ్ల చిట్టి బాబు మాజీ వార్డ్ మెంబర్ చెరుకు నాగ మురళీ కృష్ణ గ్రామ శాఖ అధ్యక్షులు రావిరాల సత్యనారాయణ బండారు మల్లీ ఖర్జునరావు జానపటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.







## వినాయక చవితి నీ పండుగ ను ప్రశాంతంగా జరుపుకోవాలి

మద్దికుంట గ్రామ పోలీస్ అధికారి హెడ్ కానిస్టేబుల్ దేవగౌడ్ సూచనప్రజాగొంతుక. రామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల్ మద్దికుంట గ్రామ ప్రజలకు మరియు గణేష్ విగ్రహాలను ప్రతిష్టించే వారికి అందరికీ మా రామారెడ్డి పోలీసుల విన్నపం ఏమనగా దయచేసి అక్రమ కరెంటు కనెక్షన్ వాడకూడదు మరియుగణేష్ మండపాలు నిర్వహించేవారు రోడ్లకు అడ్డంగా గణేష్ మండపాలు పెట్టకూడదు గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా



చూడగలరు, మరియు ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరుగకుండా ముందు జాగ్రత్తగా సీసీ కెమెరాలను అమర్చుకోగలరు, గణేష్ మండపాలు నిర్వహించే వారికి ఎలాంటి డీజే పర్మిషన్ లేదు కావున అందరికీ పేరుపేరునా తెలియజేయడమైనదిముఖ్య గమనిక స్కూల్ పరిధిలో వినాయక మండపంలు ఏర్పాటు చేయరాదుమద్దికుంట గ్రామ పోలీస్ అధికారి దేవ గౌడు హెడ్ కానిస్టేబుల్పోలీసు స్టేషన్ రామారెడ్డిలికామారెడ్డి జిల్లా.



## మాజీ మున్సిపల్ చైర్మన్, దివంగత నేత కెఎం.పాండు జయంతి

కుత్బుల్లాపూర్ ఆగస్టు 17 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్, దివంగత నేత కెఎం.పాండు 81వ జయంతిని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ గ్రామంలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయములో నిర్వహించిన వేడుకలలో పెద్ద సంఖ్యలో స్థానికులు, అభిమానులు, సీనియర్ సిటిజన్స్ సభ్యులు పాల్గొని కెఎం.పాండు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ గ్రామ అభివృద్ధితోపాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన, విద్యతోనే పేదరికాన్ని పోగొట్టవచ్చని నమ్మి విద్యాభివృద్ధికై కృషిచేసిన మహోన్నత నాయకులు, రాజకీయాలకతీతంగా అందరి అభిమానాన్ని చూరగొన్న నాయకుడు కెఎం.పాండు అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు ఠాకూర్ రాజేందర్ సింగ్, బల్వంత్ రెడ్డి, నర్సింహా రెడ్డి, పెద్ది మల్లేశం, మురళీ గౌడ్, నరహరి గౌడ్, ఎన్.నాగేష్, డాక్టర్ గోపాల కృష్ణ, ఎం.మురళీధర్, నాయకులు కుంట సిద్ధిరాములు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, ఆటో బలరాం, కుంట వేణు, కాలే గణేష్, చిన్నా, అనిల్, బాల మల్లేష్, ఇందిరా రెడ్డి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.




## సర్ధార్ సర్వాయి పాపన్న జయంతిలో మాజీ ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ ఆగస్టు 17 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్,దేవేందర్ నగర్ నూతన గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా పాల్గొని పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారుఅనంతరం దేవేందర్ నగర్ నూతన గౌడ సంఘం సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...తెలంగాణ తొలిరాజు, బహుజన రాజ్యాధికార పోరాట యోదుడు అరాచకాలను, మొగులాయి దౌర్జన్యాయలను ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడికి జయంతి శుభాకాంక్షలు తెలిపారు.రాజకీయ, సామాజిక సమానత్వం, కుల, మతాల వివక్ష లేకుండా సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తి తో ఆనాటి కాలంలోనే పోరాడిన యోధుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు.తెలంగాణ బహుజన ఆత్మగౌరవనికి, ధీరత్వానికి ప్రతీక పాపన్న గౌడ్ మహారాజ్ అని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ముద్దాపురం మాధన్ గౌడ్, దేవేందర్ నగర్ నూతన గౌడ సంఘం అధ్యక్షులు పటేల్గారి గోపాల్ గౌడ్, ఉపాధ్యక్షులు వెండి రవి, ప్రధాన కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్ గౌడ్, కోశాధికారి రవి కుమార్ గౌడ్, సంయుక్త కార్యదర్శి సత్య ప్రకాశ్ గౌడ్, కార్యనిర్వాహణ అధికారి మైసగోని బాలరాజ్ గౌడ్, ఆల్వాల్ ఉపేందర్ గౌడ్, సభ్యులు రమేష్ బాబు గౌడ్, శివరాజ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఆలయాలు అభివృద్ధి

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు17) సూర్యాపేట:కాంగ్రెస్ ప్రభుత్వంలో సూర్యాపేటలో ఉన్న ఆలయాలు అభివృద్ధి చెందాయని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం తాళ్లగడ్డ లోని శ్రీశ్రీశ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ అమ్మవారిని



దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో దేవాలయాల అభివృద్ధి మరుగున పడింది అన్నారు. గత 30 సంవత్సరాల నుండి తాళ్లగడ్డలో ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో బోనాలతో,వస్తున్నారని తెలిపారు. మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి 30 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం ఈ దేవాలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకునే వారని దానిలో భాగంగా దేవాలయానికి సిసి నిర్మాణం చేయాలని కమిటీ సభ్యులు అడగగా 12 లక్షల నిధులతో ఈరోజు సీసీ నిర్మాణం జరిగిందని తెలిపారు.శ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవస్థానం అభివృద్ధి కి సహాయ సహకారులు అందిస్తామని హామీనిచ్చారు. 2026లో జరిగే బోనాల పండుగకు దామోదర్ రెడ్డి వస్తారని తెలిపారు. శ్రీశ్రీశ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు సూర్యాపేట పట్టణ ప్రజలందరికీ ఉండాలన్నారు. సూర్యాపేటలో ఎటువంటి సమస్యలున్న మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, నాగుల వాసు, శనగాని రాంబాబు గౌడ్, రాపర్తి శ్రీనివాస్, అనంతుల యాదగిరి, బొడ్డు సాయి కృష్ణ, ఆలేటి మాణిక్యం, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఇంద్రవెల్లి ముత్యాలమ్మ బోనాలు

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు17) సూర్యాపేట:జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో గల శ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ అమ్మవారి బోనాల వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండే భక్తులు అమ్మవారి దర్శనానికి బారులు తీరారు.మహిళా భక్తులు బోనంతో దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. కోరిన కోరికలు తీర్చే తల్లిగా, తమను కంటికి రెప్పలా కాపాడే ముత్యాలమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, పాడి పంటలతో సుఖ సంతోషాలతో అందరూ వర్ధిల్లాలని భక్తులు వేడుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని పలువురు ప్రముఖులు, నాయకులు, అధికారులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.శివసత్తుల నృత్యాలు, బోనాలు,భారీగా తరలి వచ్చిన భక్తులతో తాళ్లగడ్డ ప్రాంతమంతా సందడి నెలకొంది.ఈ వేడుకల్లో దేవాలయ కమిటీ అధ్యక్షులు బైరు వెంకన్న గౌడ్, మాజీ కౌన్సిలర్ బైరు దుర్గయ్య గౌడ్, కక్కిరేణి నాగయ్య గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, పల్సా వెంకన్న గౌడ్, మాజీ కౌన్సిలర్లు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, అనంతుల యాదగిరి గౌడ్, నాయకులు బూర బాలసైదులు, సిరివెల్ల శబరి, చనగాని రాంబాబు గౌడ్, నర్సింగ్ నాగరాజు, ఎల్గూరి సైదులు, బొడ్డు సాయికృష్ణ గౌడ్, అనంతుల మల్లయ్య, అనంతుల నాగరాజు, కక్కిరేణి శ్రీనివాస్, జెర్రిపోతుల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ఆదర్శ యువసేన యూత్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల ఆగస్టు 17 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపల్లి మండల కేంద్రంలో ఆదర్శ యువసేన యూత్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కృష్ణాష్టమి వేడుకల్లో ఉట్టి కార్యక్రమంలో ఉట్టిని ఎనగందుల రాకేష్ ఉట్టి కొట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదర్శ యువసేన యూత్ సభ్యులు మరియు గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి. మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ముస్కు లింగారెడ్డి. వార్డు సభ్యులు గురిజాల బుచ్చిరెడ్డి. నేరెళ్ల మహేష్.నరసాపురం రవీందర్.ప్రజలు మరియు యువకులు అందరూ కలిసి ఈ ఉట్టి కార్యక్రమాన్ని ఆనందోత్సవాలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతోషంగా జరుపుకోవడం జరిగింది. తధానంతరం యూత్ సభ్యులు అందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలపడం జరిగింది

## నాగార్జునసాగర్ కు కొనసాగుతున్న వరద ప్రవాహం.....

# నిండుకుండలా సాగర్ జలాశయం...





(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:17నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ కు పోటెత్తిన పర్యాటకులుప్రాజెక్ట్ 20 గేట్లు ఎత్తివేతభారీగా ట్రాఫిక్ జామ్,ఇటీవల కురిసిన వర్షాలతో సాగర్ ప్రాజెక్టులోని జలకళ సంతరించుకుంది.నాగార్జునసాగర్, ప్రాజెక్టు నిండుకుండలా మారాయి. జిల్లాలో కురిసిన వర్షాలే కాకుండా ఎగువ ప్రాంతాల్లో కురిసిన వానలకు భారీగా ఇన్ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో నాగార్జునసాగర్ 20 గేట్లు, ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.నాగార్జునసాగర్ కృష్ణమ్మ పరవళ్లు పెడుతుండడాన్ని చూసేందుకు పర్యాటకులు పోటెత్తారు.ఎగువ నుంచి వస్తున్న ప్రవాహంతో సాగర్ పూర్తి స్థాయిలో జలకళను సంతరించుకుంది. నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుండడంతో అధికారులు మొత్తం 20 క్రస్ట్ గేట్లను 5 అడుగులు, మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.శనివారం ఉదయం 14 గేట్ల ద్వారా కొనసాగిన నీటి విడుదల ఎగువ కృష్ణానది పరివాహక ప్రాంతాల నుంచి వరద ప్రవాహం ఒక్కసారిగా పెరగడంతో ఎన్ఎస్పీ అధికారులు ఆదివారం నాడు మరో 6 గేట్లను ఎత్తి మొత్తం 20 గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నరు.ప్రస్తుతం నీటిమట్టం 587.50 అడుగులు.సాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు (305.4050 టీఎంసీలు)కాగా, ప్రస్తుతం 587.50 అడుగుల(305. 8030) నీరు నిల్వ ఉంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా, ప్రస్తుతానికి ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 28,217 క్యూసెక్కుల నీటిని, కుడి కాల్వల ద్వారా 6006 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాల్వ ద్వారా 2067, ఎస్ఎల్బీసీ 2400 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ నుంచి మొత్తం 1,96,976 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.సాగర్ లో పెరిగిన పర్యాటకుల తాకిడిఆదివారం సెలవు రోజు కావడంతో పర్యాటకులు పెద్ద ఎత్తున నాగార్జునసాగర్కు తరలివచ్చారు. సాగర్లోని కొత్త బ్రిడ్జి, శివాలయం రోడ్ మొదలుకుని హిల్ కాలనీ వరకు సుమారు 2 కిలో మీటర్ల మేర భారీగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీంతో పోలీసులు వాహనాల ట్రాఫిక్ను క్లియర్ చేశారు.



## ముత్యాలమ్మ ఆశీస్సులతో ప్రజలంతా చల్లగా ఉండాలి



ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు17) సూర్యాపేట: ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో సూర్యాపేట పట్టణ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఉంద్రుగొండ గిరిదుర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఊర రామమూర్తి యాదవ్, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలోగల ఇంద్రవెల్లి ముత్యాలమ్మ బోనాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించిన అనంతరం వారు మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి దీవెనలతో సకాలంలో వర్షాలు పడ్డాయని, అమ్మ దయతో పగలంతా సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సహకారంతో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. వీరి వెంట మాజీ కౌన్సిలర్లు నిమ్మల వెంకన్న, షఫీ ఉల్లా, జ్యోతి కరుణాకర్, ఫరూఖ్ తదితరులు ఉన్నారు.



## నాంచారమ్మ దీవెనలు ప్రజలందరి పై ఉండాలి

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు17) సూర్యాపేట: నాంచారమ్మ అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరి పై ఎల్లవేళలా ఉండాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం లో సీతారాంపురం లో ఉన్న శ్రీశ్రీశ్రీ నాంచారమ్మ తల్లి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ చల్లని తల్లి ఆశీస్సులు ఉండాలని అన్నారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తితో అమ్మవారికి బోనాలు పట్టువస్త్రాలు మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు మాజీ కౌన్సిలర్ కుంభం రేణుక, శ్రీ శ్రీ నాంచారమ్మ దేవాలయ చైర్మన్ కుంభం రాజేందర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, నాగుల వాసు, కాంగ్రెస్ జిల్లా యూత్ అధ్యక్షులు ఎలిమినేట్ అభినయ్, జావిద్ బేగ్, అన్నమయ్య రాము, మన్యం మల్లేష్ యాదవ్, కోల నాగరాజ్, కోడి శివ, మొగిలి లింగయ్య, వెలుగు ఉప్పలయ్య, శ్రీరామ శ్రీను, వెలుగు యాదగిరి, రాచూరి శ్రీనివాస్, వెంకన్న, యాట వెంకన్న, కంది రవి, వెలుగు రవి, నారాయణ చారి, చెరుకు సాయి, సైదులు, వెంకన్న, హరి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎరుకల సంఘం కుర్రు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా వెలుగు శంకర్



ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బొల్లారం గ్రామానికి చెందిన వెలుగు శంకర్ నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూతాడి రాములు తెలిపారు ఆదివారం సంఘ కార్యాలయంలో శంకరును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలిపారు సంఘం బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు సంఘం వ్యవస్థాపకులు మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు



## కొంతన్ పల్లి గ్రామంలో బోనాల ఉత్సవాలు.

పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 17:మెదక్ జిల్లా. శివంపేట మండలం కొంతన్ పల్లి గ్రామంలో బోనాల ఉత్సవాలు ఆదివారం రోజున నిర్వహించడం జరిగింది. అలాగే గంగపుత్ర సంగం సభ్యులు నిర్వహించిన జల పందిరి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి పాల్గొనగా వార్డు మెంబర్ గుండు శంకర్ చింతల కర్ణాకర్ రెడ్డి గారిని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం ప్రెసిడెంట్ గుండు వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ పెంటం యాదగిరి, పెంటం శ్రీరాములు,పెద్దిపల్లి వెంకటేష్, మంగినపల్లి మహేష్ ,మంగినపల్లి ఆనంద్, పెంటమ్ సత్తయ్య, గుండు నాగేష్, పెద్దిపల్లి పెద్ద వెంకటేష్, ఎం. నాగేష్, పీ.బిక్షపతి,పీ. రమేష్,పీ. అరుణ్ కుమార్, పీ. రమేష్, వై. వెంకటేష్, పీ. శేఖర్, వై. గోపాల్, వై. మహేష్, పీ. నాగేష్, పీ. లక్ష్మణ్, జె. ముత్యాలు, జి. వేణు, పి. రాములు మరియు గంగపుత్ర సభ్యులు సీకేర్ యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## గొల్లపల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 17 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపల్లి మండల కేంద్రంలో శ్రీ మల్లికార్జున యాదవ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఈ కార్యక్రమంలో ఒగ్గుడోలు కళాకారుల విన్యాసాలతో డీజే చప్పులతో చిన్నపిల్లల నృత్యాలతో ఇంటింటికి మహిళా మణులు మంగళ హారతులతో యాదవ సంఘం భవనం నుండి శ్రీకృష్ణుని ఊరేగింపుతో యాదవ కుల బాంధవులు మరియు గ్రామ ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతోషంగా అందరూ కలిసి బస్టాండ్ వద్దకు వచ్చి ఉట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగింది...ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం యాదవ్.యాదవ సంఘం అధ్యక్షులు సందవేని గంగయ్య యాదవ్.ఉపాధ్యక్షులు సందవేని సతీష్ యాదవ్.ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటేష్ యాదవ్. క్యాషియర్ కాల్వ కొమురయ్య యాదవ్. గొల్లపల్లి మాజీ.ఉపసర్పంచ్ మారం రాజశేఖర్ యాదవ్.. యాదవ సంఘం సభ్యులు. యాదవ యూత్ సభ్యులు.యాదవ కుల బాంధవులు. గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## నారుమడిలో జాగ్రత్తలు తప్పనిసరి.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 17:మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని రైతులతో మల్లారెడ్డి వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు సి. అనూష, టి.ఐశ్వర్య, వి. అశ్విని, కే.ఐశ్వర్య, ఇ.శ్రావణి, ఎం.అపర్ణ,వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా పలు విధానాలను తెలియజేయడం జరిగింది.విత్తనం నానబెట్టడం నుంచి మడిలో జల్లే వరకు అనుసరించవలసిన పద్ధతులు, జాగ్రత్తలను విద్యార్థులు తెలిపారు. రైతులు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాలి.విత్తనాన్ని రెండు రోజులు నానబెట్టి మడిలో చల్లాలి. నీటిని పుష్కలంగా అందించడం వల్ల మొలకలు వేగంగా వస్తాయి.700గ్రా. సగటు విత్తనానికి సరిపడే మాన్కోజెబ్ 12-14 రోజుల్లో చల్లి, ఆపై నర్సరీలో ఎరువులు వేయాలి.మడిలో నీరు నిల్వ ఉండేలా చూసుకోవాలి.యూరియా,డీఏపీ, పొటాష్ వంటి ఎరువులను మడిలో సమానంగా వేయాలి.మడిలో దప్పగా (2-3 సెం.మీ.) నీరు ఉండేలా చూడాలి.ఇంకా బీటీఎస్లోని నివారణలపై రైతులు సకాలంలో చర్యలు తీసుకోవాలి.7 రోజుల ముందుగానే నర్సరీ ఎరువులు వేయాలి.నారు మొత్తాన్ని నాలుగైదు ఆకులున్న దశలో నారుమడి నుండి పొలంలోకి తీసుకువెళ్ళవచ్చు.క్రమంగా నీటిని తగ్గిస్తూ మడిని బలపరచాలి.మడిలో 30 రోజుల వయసు మించకముందే నాటాలి.విత్తనం వేసిన 6 నుండి 8 వారాల తరువాత నాటవచ్చు.అలా చేయడం వల్ల పంట మంచి దిగుబడి ఇస్తుంది.విత్తనం నానబెట్టడం నుంచి మడిలో జల్లే వరకు అనుసరించవలసిన పద్ధతులు, జాగ్రత్తలను విద్యార్థులు తెలిపారు. రైతులు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాలి.విత్తనాన్ని రెండు రోజులు నానబెట్టి మడిలో చల్లాలి. నీటిని పుష్కలంగా అందించడం వల్ల మొలకలు వేగంగా వస్తాయి.700గ్రా. సగటు విత్తనానికి సరిపడే మాన్కోజెబ్ 12-14 రోజుల్లో చల్లి, ఆపై నర్సరీలో ఎరువులు వేయాలి.మడిలో నీరు నిల్వ ఉండేలా చూసుకోవాలి.యూరియా,డీఏపీ, పొటాష్ వంటి ఎరువులను మడిలో సమానంగా వేయాలి.మడిలో దప్పగా (2-3 సెం.మీ.) నీరు ఉండేలా చూడాలి.ఇంకా బీటీఎస్లోని నివారణలపై రైతులు సకాలంలో చర్యలు తీసుకోవాలి.7 రోజుల ముందుగానే నర్సరీ ఎరువులు వేయాలి.నారు మొత్తాన్ని నాలుగైదు ఆకులున్న దశలో నారుమడి నుండి పొలంలోకి తీసుకువెళ్ళవచ్చు

## భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు చేయాలి



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 17 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ జగిత్యాల జిల్లాలోని పలు గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు చేయాలి గణేష్ మండప నిర్వాహకులు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలి గణేష్ మండపాలను ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్ శాఖ వారి అనుమతి పత్రంతోనే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలి.గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు ఫోన్ నెంబర్లు మండపంలో ఏర్పాటు చేయాలి. మండపంలో 24 గంటలు 4గురు వాలంటరీ ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి. భక్తుల సందర్శన దృష్టిలో ఉంచుకొని భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటరీలను నియమించాలి. మండపాల్లో మరియు శోభాయాత్రలో ఎట్టి పరిస్థితుల్లో డీజే లను ఏర్పాటు చేయరాదు.విద్యాసంస్థలకు, హాస్పిటల్స్ కు, ప్రార్థన మందిరాలకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చిన్న స్పీకర్లను పోలీస్ శాఖ వారి అనుమతితో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. మండపాల వద్ద భక్తి గీతాలు మాత్రమే ప్లే చేయాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. ఉదయం, సాయంత్రం, రాత్రి సమయాల్లో పోలీస్ శాఖ వారు మండపాలను పర్యవేక్షిస్తారు వారికి సహకరించాలి. పోలీసు వారు సూచించిన పై నియమాలను మరియు నిబంధనలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని తెలియజేశారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం18 ఆగస్ట్ 2025

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర నేటి బహుజనులందరికి స్ఫూర్తిదాయకం



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 17 ఆగస్టు 2025.మొదటి తెలుగు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర నేటి బహుజనులందరికీ స్ఫూర్తిదాయకమని కల్లేపు ప్రణీత్ గౌడ్ అన్నారు.వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామానికి చెందిన కల్లేపు ప్రణీత్ గౌడ్ బహుజనులందరికీ బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం అధికారికంగా నిర్వహించే పాపన్న జయంతి సందర్భంగా బహుజనులందరూ ఆయన చరిత్రను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: మొట్టమొదటి తెలుగు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, పూర్వం వరంగల్ జిల్లా ప్రస్తుత జనగామ జిల్లా, రఘునాథపల్లి మండలం, ఖిలాషాపూర్ గ్రామంలో 18 ఆగస్టు 1650లో జన్మించిన పాపన్న.తన చిన్నతనంలోనే తండ్రి ధర్మన్న గౌడ్ మరణించగా తల్లి సర్వమ్మ కోరిక మేరకు కల్లుగీత వృత్తిని కొనసాగిస్తూ సామాజిక, ఆర్థిక, రాజకీయాలను గమనించేవాడు.తురుష్క సైనికులు రైతుల నుండి భూమి పనులు, కల్లుగీత కార్మికుల నుండి చెట్టు పన్నులను వసూలు చేస్తూ ప్రజలను పీడిస్తున్న సమయంలో దోపిడి వ్యవస్థకు కల్లు గీసే కత్తిని ఖడ్గంగా మార్చి తురుష్క సైనికులపై తిరగబడి దోపిడీ చేసిన ధనాన్ని తిరిగి ప్రజలకు పంచిన ఘనత ఆయనదని, వివిధ కులాల మిత్రులతో కలిసి గెరిల్ల సైన్యాన్ని స్థాపించి తురుష్క, భూస్వాముల, జమీందారులు, జాగిదారులను ఎదిరించి వారి సంపదను పేద ప్రజలకు పంచుతూ, అభివృద్ధి పనులు చేస్తూ, బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేశాడని, పోరాటాలు చేసి గోల్కొండ కోటపై బహుజన జండా ఎగరవేసిన తొలి వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.కుల మత వర్గ బేధాలు లేకుండా బహుజనులంతా ఏకమై తమ హక్కుల కోసం పోరాడి నాయకుడిగా ఎదగాలని కోరిన వ్యక్తి పాపన్న గౌడ్. నేడు ఆయన చరిత్రను స్మరిస్తూ భవిష్యత్ తరాలకు ఆయన చరిత్రను తెలిపి, ఆయనను ఆదర్శంగా తీసుకొని బహుజనులంతా రాజ్యాధికారం కోసం పోరాడాలని కోరారు.

# బిఎస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ సమీక్ష సమావేశం



ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి, ఆగస్టు 17బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లి కురుమయ్య అధ్యక్షతన పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఎస్పీ రాష్ట్ర ఈ సి మెంబర్ పృధ్వీరాజ్, జిల్లా ఇంచార్జ్ సి.కళ్యాణ్, లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఎస్పీ పార్టీ సత్తా చాటాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల వరకూ పార్టీ కమిటీలను బలోపేతం చేయాలనీ పిలుపునిచ్చారు. గ్రామ, మండల, అసెంబ్లీ కమిటీల మీటింగ్స్ ఎప్పటికప్పుడు నిర్వహించాలని కోరారు. పని చేసే వారినీ ప్రోత్సహిస్తూ, నూతన నాయకత్వాన్ని పార్టీ కమిటీల్లోకి తీసుకోవాలని తెలిపారు. గత ఎన్నికల్లో కొల్లాపూర్ అసెంబ్లీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఎస్పీ నుండి వార్డ్ మెంబర్లు గెలిచారని, ఇప్పుడు కూడా మరోసారి గెలుపు దిశగా పయనిద్దామని అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా కోశాధికారి దాస్, కొల్లాపూర్ అసెంబ్లీ కార్యదర్శి జై భీం శంకర్, సీనియర్ నాయకులు విధాత, నాయకులు మధు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయం నిధి ప్రజలకు గొప్ప వరం...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 (ప్రజా గొంతుక ): గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ధరూరు మండలం వివిధ గ్రామానికి సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయం నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగాలబ్ధిదారులకుఅందజేశారునర్సన్న తండ్రి బజారన్న కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును అందజేశారు. బాణీ రామన్న తండ్రి చిన్న సాకూరన్న కు (చికిత్స) నిమిత్తం 43500 రూపాయల చెక్కును అందజేశారు.యాసీన్స్ తండ్రి మొయినుద్దీన్ కు (చికిత్స) నిమిత్తం 43000 రూపాయల చెక్కును అందజేశారు. రాజేశ్వరి భర్త ఆంజనేయులు కు (చికిత్స) నిమిత్తం 39000 రూపాయల చెక్కును అందజేశా రు.ఆంజనే యులు తండ్రి చిన్న మినలన్న కు (చికిత్స) నిమిత్తం 38000 రూపాయల చెక్కును అందజేశారు.టీ . శివ కుమార్ తండ్రి ఉసేనప్ప కు (చికిత్స) నిమిత్తం 36000 రూపాయల చెక్కును అందజేశారు.గంగం పల్లి వీరేష్ తండ్రి సవారప్ప కు (చికిత్స) నిమిత్తం 34000 రూపాయల చెక్కును అందజేశారు. కే . చిన్న మాశన్న తండ్రి పాశన్న కు (చికిత్స) నిమిత్తం 28000 రూపాయల చెక్కును అందజేశారు.మున్నూరు కాపు రాములు తండ్రి అమ్మను కు (చికిత్స) నిమిత్తం 26000 రూపాయల చెక్కును అందజేశారు.వెంకటేశ్వర్ రెడ్డి తండ్రి ఎల్లారెడ్డి కు (చికిత్స) నిమిత్తం 26000 రూపాయల చెక్కును అందజేశారు.కే . సునీత భర్త కె.రాముడు కు (చికిత్స) నిమిత్తం 25000 రూపాయల చెక్కును అందజేశారు.సవారన్న తండ్రి సవారన్న కు (చికిత్స) నిమిత్తం 18000 రూపాయల చెక్కును అందజేశారు. దరెన్న చాకలి తండ్రి తిప్పన్న కు (చికిత్స) నిమిత్తం 17500 రూపాయల చెక్కును అందజేశారు.కె. ఉషారాణి భర్త పెద్ద వెంకటన్న కు (చికిత్స) నిమిత్తం 16000 రూపాయల చెక్కును అందజేశారు. పవన్ కుమార్ తండ్రి పెద్ద హనుమంతు కు (చికిత్స) నిమిత్తం 14500 రూపాయల చెక్కునుఅందజేశారు. కే.గోవిందు తండ్రి కె. అయ్యన్న కు (చికిత్స) నిమిత్తం 10000 రూపాయల చెక్కును అందజేశారు. పద్మము భర్త వెంకటన్న కు (చికిత్స) నిమిత్తం 9000 రూపాయల చెక్కును అందజేశారు. కె.నర్సింహులు తండ్రి పెద్ద నర్సప్ప కు (చికిత్స) నిమిత్తం 7500 రూపాయల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఛైర్మన్ గట్టు తిమ్మప్ప,మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్,జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆనంద్ గౌడు, రాఘవేంద్ర రెడ్డి , మాజీ సర్పంచ్ రఘువర్ధన్ రెడ్డి , మాజీ కౌన్సిలర్ శ్రీను ముదిరాజ్, నాయకులు నజీర్ అహ్మద్, కృష్ణయ్య సార్ చంద్రశేఖర్ , శ్రీరాములు, నాగన్న , కర్రెప్ప, కురుమన్న రామాంజనేయులు గంట రమేష్ ,దౌలన్న లక్ష్మన్న, నాగేంద్ర యాదవ్, వీరేష్, రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .



# అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు పనులు ప్రారంభం

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో దళిత యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ డిసెంబర్ 6 అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ ప్రధాన చౌరస్తా పెద్దగేట్ దగ్గర కాంస్య విగ్రహ ఏర్పాటు కొరకు సంఘం సభ్యులు ముమ్మరంగా పనులు ప్రారంభించారు.వికారాబాద్ జిల్లాలోనే ఎక్కువ లేనివిధంగా కులకచర్ల మండల కేంద్రంలో భారీ ఎత్తున అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు శరవేగంగా పనులను ప్రారంభించడం గర్వాంగా ఉందని పలువురు సంఘం సలహాదారులు అన్నారు.ముఖ్యంగా డిసెంబర్ 6న అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఈ కాంస్య విగ్రహ ఏర్పాటు తప్పనిసరిగా ఏర్పాటు చేసి తీరుతామని దళిత యువశక్తి యువజన సంఘం అధ్యక్ష,, కార్యదర్శులు,సలహాదారులు సంఘం సభ్యులు,కార్యచరణ పూనుకోవడం జరిగింది.



# అంబేద్కర్ స్మరణం

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 17 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రతి ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించే అంబేద్కర్ స్మరణం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పూల మాలతో నివాళ్లు అర్పించి అంబేద్కర్ గారి సేవలను స్మరించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొని భోగ శ్రావణి గారు మాట్లాడుతూ... దేశంలోని సబ్బండా వర్గాలకు అంబేద్కర్ నాయకులు అని కొనియాడారు. ప్రపంచంలోని అతిపెద్ద రాజ్యాంగం లికించి కార్మికులు, మహిళలు, బడుగు బలహీన వర్గాలకు చట్టాలు, రక్షణలు కల్పించారు. చిన్న కుటుంబంలో పుట్టి అంటరానితనం అనే వివక్షతకు బలై కనీసం మంచి నీరు కూడా తాగలేని పరిస్థితి ఎదురుకొన్నారు. చదువుకోవడానికి ఒక మూలన కూర్చోపెట్టడం ఓర్చుకొని ప్రపంచంలోనే పెద్ద గ్రంథాలయంలోని పుస్తకాలు చదివారు. అలా చిన్న గుడిసె ఉద్భవించిన నిప్పు రవ్వ మహోజ్వల జ్యోతి అయి దేశంలోని అడుగు బలహీన వర్గాలకు మార్గదర్శకం చేస్తుంది. భవిష్యత్ తరాలకు ఆశా కిరణంగా ఉంటారు. వారి రచనలు చదువుతుంటే రోమాలు నిక్కబడుచుకుంటాయి. ఒక నవల చదివి అంశాలను పేజీతో సహా గుర్తుపెట్టుకొన్న వారి మేధస్సు చాలా గొప్పదన్నారు. ప్రత్యేకించి మహిళలు పని ప్రదేశంలో రక్షణలు ఉండాలని రాజ్యాంగంలో కల్పించారు. ప్రతి ఆదివారం అంబేద్కర్ మరణం కార్యక్రమం నిర్వహిస్తున్న నల్ల శ్యామ్ గారికి అభినందనలు తెలిపారు



# 42% రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదు

హైదరాబాద్ ఆగస్టు 17 ( ప్రజా గొంతుక )కూకట్‌పల్లి యెల్లమ్మ బండ, గోదా కృష్ణ కళ్యాణ మండపం నిండా బీసీ యువతతో మార్మోగింది. 'బీసీ యువ గర్జన' పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమం జాతీయ బీసీ యువసేన అధ్యక్షుడు పెచ్చేటి మురళి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. సమన్వయకర్తగా గాజుల రామారాం కార్పొరేటర్ రవుల శేషగిరి వ్యవహరించారు.రాష్ట్ర వ్యాప్తంగా వందలాది బీసీ యువత తరలి వచ్చి, తమ హక్కుల కోసం గళమెత్తారు. సభలో బీసీ కుల వృత్తులను ప్రతిబింబించే పాటలు, బీసీ హక్కుల సాధన కోసం ప్రత్యేకంగా రచించిన గీతాలు ప్రజలను కట్టిపడేశాయి. బీసీ గాయకుల ప్రదర్శనలు సభలో ఉత్సాహం నింపాయి.సభకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ....గత 19 నెలలుగా బీసీ రిజర్వేషన్ల పేరుతో ప్రభుత్వం తప్పుడు విధానాలను అవలంబిస్తూ మోసం చేస్తోందని,జంతర్ మంతర్ వద్ద ధర్నాలతో ప్రయోజనం లేదని రాజ్యాంగబద్ధమైన చట్టబద్ధమైన మార్గాల ద్వారానే రిజర్వేషన్లు సాధ్యమవుతాయనని స్పష్టం చేశారు.గర్జనలు ఇక్కడితో ముగియవు. రాష్ట్రమంతటా ప్రతి జిల్లాలో భారీ ఉద్యమాలను చేపడతామన్నారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రామించేది లేదని ఆయన గర్జించారు.ఏకతాటిపైకి వచ్చిన బీసీ సమాజంఈ సభలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. వందలాది బీసీ యువత ఏకస్వరంతో నినాదాలు చేస్తూ సభ ప్రాంగణాన్ని మార్మోగించారు. "మా హక్కులు %-% మా రిజర్వేషన్లు", "42% సాధించాలి %-% వెంటనే అమలు చేయాలి" వంటి నినాదాలు ప్రత్యేక ఉత్సాహాన్ని తెచ్చాయి.బీసీల హక్కుల సాధన కోసం నిర్వహించిన ఈ 'బీసీ యువ గర్జన' కేవలం ఒక సభగాక, భవిష్యత్తులో పెద్ద ఉద్యమాలకు నాంది పలికే చరిత్రాత్మక వేదికగా నిలిచింధన్నారు.

# మండికారి బాలాజీకి 'తెలుగు తేజం' పురస్కారం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- 36 ప్రపంచ రికార్డులు సాధించిన జాతీయ సాహిత్య సంస్థ శ్రీశ్రీ కళావేదిక ప్రతి సంవత్సరం తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసిన సాహితీవేత్తలకు అందజేసే 'తెలుగు తేజం %-% తెలుగు భాషా సేవా పురస్కారం' గ్రహీతలను ప్రకటించింది.ఈ సందర్భంగా సంస్థ అంతర్జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ మాజీ సభ్యులు డాక్టర్ కత్తిమండ ప్రతాప్ విడుదల చేసిన జాబితాలో, నల్లమల అచ్చంపేట ప్రాంతానికి చెందిన వచన%-%గేయకవి, చిత్రకారుడు మండికారి బాలాజీ ఎంపికయ్యారు. తెలుగు భాషా అభివృద్ధికి అనేక ఏళ్లుగా కృషి చేస్తున్న బాలాజీ, వచన కవిత్వంలో రాణిస్తూ సామాజిక అంశాలపై అనేక కవితలు రచించారు. అంతేకాకుండా, సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా నిరంతరం పాల్గొంటున్నారు. ఈ కృషిని గుర్తించి, ఈ ప్రతిష్టాత్మక పురస్కారానికి ఆయనను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 31న గుంటూరు జిల్లా నరసరావుపేటలో జరగబోయే తెలుగు భాషా దినోత్సవ వేడుకల్లో పురస్కారం అందజేయనున్నారు.ఈ సందర్భంగా పురస్కార గ్రహీత మండికారి బాలాజీ మాట్లాడుతూ, "నన్ను ఎంపిక చేసిన శ్రీ శ్రీ కళావేదిక సారధి అంతర్జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కి, జాతీయ అధ్యక్షులు శ్రీమతి ఈశ్వరీ భూషణంకి హృదయపూర్వక ధన్యవాదాలు" తెలిపారు. మండికారి బాలాజీ ఈ గౌరవం పొందినందుకు దుందుభి సాహిత్య కళాపీఠం అధ్యక్షుడు కళ్యాణ్ కార్ గోపాల్, దక్షిణ భారత కటిక్ సంఘం అధ్యక్షుడు డబ్బికార్ శ్రీనివాసులు, ఓబీసీ సెంట్రల్ కమిటీ జాతీయ అధ్యక్షులు భాగ్యలక్ష్మి, మిత్రమండలి గౌరవ అధ్యక్షులు గంగాపురం శ్రీనివాసులు, పోల సాయిబాబు, బలమూర్ ప్రతాపులు హర్షం వ్యక్తం చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# 29వ వార్డు నుండి
# పెద్ద ఎత్తునతరలివచ్చినబోనాలు



ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు17) సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో గల శ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. 29వ వార్డు నుండి మాజీ కౌన్సిలర్అనంతుల యాదగిరి ఆధ్వర్యంలో శివ సత్తుల నృత్యాలతో మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.భక్తుల పాలిట కొంగు బంగారమైన ముత్యాలమ్మ ఆశీస్సులతో ప్రతి ఏడాది తమ వార్డు నుండి ఘనంగా పెద్ద ఎత్తున బోనాలతో అమ్మవారి దర్శనానికి వస్తున్నట్లు తెలిపారు.బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ నాగరాజు, గోపగాని నాగరాజు, నర్సింగ్ మల్సూర్, రాపర్తి శ్రీను, కుంచం గోపమ్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం

## - మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 17 ఆగస్టు 2025. ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరమని మాజీ మండల అధ్యక్షుడు భూక్య గూపాల్ నాయక్ అన్నారు.బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుని పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారుచెన్నారావుపేట మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో, ఈ రోజు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుని, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్ ఆధ్వర్యంలో , చెక్కుని మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ,మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ లు , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి, పంపిణీ చేసారు. అక్కల్ చెడ గ్రామానికి చెందిన బాధవత్ రవి కుమార్ అనారోగ్యానికి గురై, ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందారు. ఈ మేరకు బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో, బాధితునికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 16 వేల రూపాయల చెక్కు ని అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బానోతు వీరన్న నాయక్ ,గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లావుడ్యా వెంకన్న, నాయకులు , భూక్య సురేష్ ,బాధవత్ పెద్ద వీరు , ముత్యం భద్రయ్య ,తేజవత్ భద్రు , మాజీ ఉప సర్పంచ్ బాధవత్ రవితేజ , మాజీ వార్డు సభ్యుడు బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు ఆకుల అశోక్ , ఇస్లావత్ భద్రు ,రాంసింగ్, తేజవత్ శివ, మైనారిటీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఫయాజ్, బాధవత్ సురేష్ ,మూడు వీరు, భూక్య భద్రు ,బాధవత్ రవి, వెంకన్న ,వీరు, దేవా బానోత్ శ్రీను, బాధవత్ ప్రసాద్, లావుడ్యారంజిత్, బాధవత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్ ని
# కలిసిన నెక్కొండ రైతులు నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట కరీంనగర్ జిల్లా కేంద్రం గ్రీన్ ఫీల్డ్ హైవే బ్రిడ్జి పనుల విషయమై కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసిన నెక్కొండ మండల రైతులు నాయకులు నాగపూర్ టు విజయవాడ గ్రీన్ ఫీల్డ్ హైవే,- 163 జి బ్రిడ్జి నెక్కొండ టూ కేసముద్రం అలంకానిపేట అప్పల్ రావు పేట వద్ద జరుగుతున్న నిర్మాణం 20 పీట్లకు బదులుగా 14 పీట్లు అతి తక్కువ నిర్మాణంలో చేపడుచున్నారు దీనివలన వచ్చిపోయే పెద్ద వెహికల్ లారీ లోడ్ కావచ్చు వ్యవసాయ పనుల నిమిత్తం ఆర్ వేస్టర్ కావచ్చు కేసముద్రం నెక్కొండ మార్కెట్ లకు పోవు ధాన్యం మిర్చి పత్తి లోడ్ లారీలు పోవడం ఇబ్బందికరంగా ఏర్పడే ప్రమాదం ఉన్నది నిత్యం రద్దీగా ఉండే ఈ యొక్క రహదారి భవిష్యత్తులో మూత పడిపోయే అవకాశం లేకపోలేదు కేవలం ట్రాక్టర్ బస్సుల వరకే పరిమితమయ్యే అవకాశం ఉన్నది ఇట్టి గ్రీన్ ఫీల్డ్ హైవే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినది కాబట్టి ఇట్టి విషయమై వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ కరీంనగర్1 వ వార్డు కార్పొరేటర్ శ్రీనివాస్ గార్ల సమక్షంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు అయిన బండి సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి మెమోరాండం అందజేయడం జరిగినది దానికి బండి సంజయ్ గారు ఈ యొక్క విషయాన్ని తప్పకుండా ఢిల్లీ పెద్దలు అయినా కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితీన్ గట్కారి కి తెలియజేసి ఇట్టి విషయమై తప్పకుండా చర్యలు చేపట్టే విధంగా బ్రిడ్జి హైట్ పెరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగినది అవసరమైతే ఢిల్లి కి రండి అక్కడ సంబంధిత మంత్రికి వివరస్తాను అని అన్నారు వారు అలా అనడం చాలా సంతోషంగా అనిపించింది యొక్క కార్యక్రమంలో అలంకాని పేట అప్పలరావుపేట వెంకటాపురం తోపనపల్లి గ్రామాల రైతులు ప్రజాప్రతినిధులు కేంద్రమంత్రి సంజయ్ కి మెమోరాండం అందజేయడం జరిగింది



# సాధు సంత్ మహారాజ్ జిల్లా
# కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి ... కరుణాకర్.శ్రీ సాదు సంత్ మహారాజ్ కామారెడ్డి జిల్లా కమిటీ ని జిల్లా కేంద్రంలో ఆదివారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు నారాయణ మహారాజు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా సలావత్ రాజు మహారాజు, ఉపాధ్యక్షులుగా గంగారాం మహారాజ్, ప్రధాన కార్యదర్శిగా రామావత్ సేవ్య మహారాజ్, కోశాధికారిగా బానోత్ గోపి మహారాజ్, ప్రచార కార్యదర్శిగా బానోత్ రాజు మహారాజు, కార్యదర్శిగా నూనవత్ బావ్ సింగ్ మహారాజ్, సలహాదారులు, సభ్యులుగా రెడ్యా మహారాజ్, పూల్యా మహారాజ్, ధనరాజ్ మహారాజ్, సక్రు మహారాజ్, బలరాం మహారాజ్, రవి మహారాజులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు చరణ్ మహారాజ్, చందర్ మహారాజులు, లంబాడ హక్కుల సమితి జిల్లా అధ్యక్షులు గణేష్ నాయక్, శ్రీను నాయక్ తదితరులు ఉన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో
# యువతకే ప్రాధాన్యత

ప్రజా గొంతుక న్యూస్ నల్లబెల్లి నల్లబెల్లి మండలం కొండైలు పల్లి గ్రామపార్టీ అధ్యక్షులు కొనుకటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు తడుక వినయ్ అధ్యక్షతన లిభారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్ష్యంలో పెంతల రవీందర్ రెడ్డి ,అనుముల నర్సిరెడ్డి ,కొనకటి మధుకర్ రెడ్డి,ముస్కు హరీష్ రెడ్డి ,ఊరటి సురేష్ రెడ్డి బిజెపి పార్టీలో చేరిక %ా%అనంతరం జెండా ఆవిష్కరణ చేసి,ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డిమాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై మన రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో నడవాలంటే బీజేపీతోనే సాధ్యమని పార్టీలో చేరుతున్న వారందరికీ ధన్యవాదాలు అలాగే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో ఎక్కువ స్థానాల్లో యువకులకే అవకాశం కల్పించి వారిని ప్రజాప్రతినిధులను చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శిలు ఈర్ల నాగరాజు , గుగులోతు తిరుపతి సీనియర్ నాయకులు మండల ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు,మండల కమిటీ సభ్యులు,వివిధ మోర్చాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పాపన్నపేట మండలం ఎల్లాపూర్ బ్రిడ్జి వరద ఉధృతిని
## పరిశీలించినజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాగొంతుక (పాపన్నపేట ఆగస్టు 17 )ఆదివారం కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పాపన్నపేట మండలం ఎల్లాపూర్ బ్రిడ్జి వరద ప్రవాహాన్ని పరిశీలించారు. సింగూర్ ప్రాజెక్ట్ ద్వారా 50 వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేయడం జరిగిందని ప్రస్తుతం ఎలాంటి ప్రమాదం లేదని లక్ష క్యూసెక్కుల నీరు విడుదల చేసిన పక్షంలో వరద ఉధృతి తాకిడి ఉంటుందని ఆర్ అండ్ బి అధికారులు కలెక్టర్కు వివరించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వర్షాలు వరదల వలన రైతులకు గాని సామాన్య ప్రజలకు గాని ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని నీటిమట్టాన్ని అంచనా వేస్తూ దానికి అనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నవ వధూ వరులను
# ఆశీర్వదించిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

ప్రజా గొంతుక//నర్సాపూర్ ఆగస్టు17//నర్సాపూర్ పట్టణానికి చెందిన వ్యాపార వేత్త బైరయ గుప్త కుమార్తె వివాహం ఆదివారం గుమ్మడిదల సమీపంలోని జి ఎస్ ఎన్ కన్వెన్షన్ సెంటర్ లో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నవ దంపతులను ఆశీర్వదించారు.ఆమె వెంట నర్సాపూర్ మాజీ జెడ్పీటీసీ చవిటి మాధవి,జగదీష్,నాయకులు షేక్ హుస్సేన్, జ్ఞానేశ్వర్ గుప్త,పట్టణ పార్టీ అధ్యక్షుడు భిక్షపతి, విఠల్ గుప్త తదితరులు ఉన్నారు

# నూతన దంపతులను
# ఆశీర్వదించిన డ్యాగల శ్రీనివాస్



ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన దుగ్గొండి మండల నాయకులు కడారి సురేష్ యాదవ్ అన్న కడారి శ్రీనివాస్ యాదవ్ - రమ ల కూతురు వివాహానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, నర్సంపేట పట్టణ నాయకులు గుండు బాబ్జీ లు హాజరై నూతన వధూవరులు సమీర - రాకేష్ యాదవ్ లను నిండు నూరేండ్లు సుఖ సంతోషాలతో జీవితం కొనసాగించాలని ఆశీర్వదించారు.



## ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ద్వారా ప్రజలకు సహాయక చర్యలు
# కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 17 )వర్షాలు వరదలు సహాయక చర్యలు భాగంగా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ను ఆయన ఆదివారం పరిశీలించారు. కంట్రోల్ రూమ్ ద్వారా ఫిర్యాదుల రిజిస్టర్ ను తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సహాయం అందించడానికి, అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడానికి అధికారుల యంత్రాంగం సిద్ధంగా ఉందో లేదో తెలుసుకుంటామని .వరదలు వచ్చినప్పుడు లేదా వచ్చే అవకాశం ఉన్నప్పుడు చేపట్టే నియంత్రణ చర్యలకు కంట్రోల్ రూమ్ .ఉంటుందన్నారు ప్రజలకు ఏవైనా ఇబ్బందులు ఉంటే వారిని కలిసి తెలుసుకుని, తగిన సహాయం అందించడానికి సహాయపడుతుందన్నారు.



# డీఎస్పీని సన్మానించిన
# ఆలయ కమిటీ

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు17) సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలోని ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లిని ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన డిఎస్పి ప్రసన్నకుమార్, ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ బైరు వెంకన్న గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు కెక్కిరెడ్డి నాగయ్య గౌడ్, పైల్స్ వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# బస్తీ బాటా కార్యక్రమం ద్వారా
# అనేక సమస్యలకు పరిష్కారం..



ప్రజాగొంతుక ప్రతినిధి/ ఉప్పల్ ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం లోని మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ మల్లాపూర్ ఈస్ట్ విలేజ్ లోని గాంధీ బొమ్మ వీధి, ఎస్సీ బస్తీ, బిసి బస్తీ , ఎన్ ఎఫ్ సి కాలనీలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పర్యటిం చడం జరిగింది .అనంతరంఅనిల్ కుమార్ మాట్లాడుతూ బస్తీలో ఉన్న ప్రధాన సమస్యల గురించి తెలుసుకొని ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగిందని, పరమేశన్న సహకారం తో సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు అరుంధతి సంఘం అధ్యక్షులు ఎడల గణేష్,నర్సింహా,సుదర్శన్ గౌడ్,శ్యామ్,మేడ్చల్ మల్కాజ్గిరి ఎస్సీ సెల్ అడ్వైసర్ సుదర్శన్, మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్,మల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్, కోయలకొండ రాజేష్,కమంపల్లి శివ,మల్లాపూర్ ఎస్టి సెల్ అధ్యక్షులు మహేష్ నాయక్,అశోక్ గౌడ్ గారు,మల్లాపూర్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు బాతరాజు రాహుల్, శ్రీనివాస్,దాసరి సాయి,రఘు,హరి,యాసీన్ రవి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం18 ఆగస్ట్ 2025

## వ్యవసాయ కళాశాల నిర్మాణానికి అనువైన భూములను పరిశీలించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ హుజూర్ నగర్ నియోజకవర్గం లోని ప్రభుత్వ వ్యవసాయ కళాశాల నిర్మాణానికి అనువైన పాలకీడు మండలం,గుండ్లపహాడ్ పరిధిలోని ప్రభుత్వ భూమిని, హుజూర్ నగర్ రెవిన్యూ పరిధిలోని సర్వే నంబర్ 1041 ప్రభుత్వ భూములను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ అధికారులతో కలిసి రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు ఈ భూములు రోడ్డు కనెక్టివిటీ ఉందని,సాగు చేయుటకి భూములు అనువుగా ఉన్నాయని నాగార్జున సాగర్ ఎడుమకాల్వ ద్వారా సాగు నీరు సైతం అందుతుందని వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులకు మంత్రి కి వివరించారు. ఈ కార్యక్రమం లో ప్రొఫెసర్ జయ శంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ జానయ్య, డీన్ ఝాన్సీ రాణి, డి ఎస్ ఎ వేణు గోపాల్ రెడ్డి,లింగయ్య,జిల్లా ఎస్పి కే నరసింహ,ఆర్డీఓ శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, తహసీల్దార్లు కమలాకర్,నాగార్జున రెడ్డి, ఎ ఓ కళ్యాణ చక్రవర్తి,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోకుల యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గోకులాష్టమి వేడుకలు..



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధిబోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల క్రాంతి కాలనీ లో గల కుండ పోచమ్మ తల్లి ఆలయం వద్ద గోకులాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీ గోకుల యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు చిన్ని కృష్ణుడు గోపికమ్మ వేషధారణలో అలరించారు. యాదవ సంఘం నాయకులు చిన్నారులతో పాటు ఉట్టి కొడుతూ సందడి చేశారు. నేటి తరం యువకులకు రేపటి తరం చిన్నారులకు మన సంస్కృతి సంప్రదాయాలు, శ్రీకృష్ణ పరమాత్ముని లీలలు, గోకులాష్టమి విశిష్టతను తెలపడానికి ఎటువంటి వేడుకలు ఎంతో దోహదపడతాయని వేడుకల్లో పాల్గొన్న అతిథులు అన్నారు. శ్రీకృష్ణ పరమాత్ముడు చిన్నతనం నుంచి అనేక లీలలు చూపించాడని ఆయన చూపిన ప్రతి లీలలు ఏదో ఒక పరమాత్మ దాగి ఉండి లోకానికి మేలు చేసిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో పయనిస్తూ గోమాతను పూజించాలని, మన సంస్కృతికి అద్దం పట్టే పండుగలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. గోకుల యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక గోకులాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రతినిధులు తెలిపారు. గోకుల యాదవ సంఘం అధ్యక్షులు మూడేత్తుల మల్లేష్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, చెంగిచెర్ల మాజీ ఎంపీటీసీ బింగి భాగ్యమ్మ, గుర్రాల వెంకటేష్ యాదవ్ ,తోటకూర రవీందర్ యాదవ్,,రాసాల కుమార్ యాదవ్ ,బింగి పాపయ్య యాదవ్ ,జెనిగే వెంకటేష్ యాదవ్ , బోడుప్పల్ ఈస్ట్ యాదవ సంఘం అధ్యక్షుడు ఐలయ్య యాదవ్, బింగి యోగేష్ యాదవ్, రాసాల పృథ్వీరాజ్ యాదవ్ , శ్రవణ్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, రామ రావుయాదవ్ , బండి రమేష్ యాదవ్, కదిరి శేఖర్ యాదవ్,పర్వతాలు, గొరిగే నర్సింహం ,యాదవ కుల బంధువులు, వివిధ కుల సంఘాల పెద్దలు,క్రాంతి నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు

## ఆగస్టు 20. వ తేదీన జుక్కల్ నియోజవర్గంకు. ఇద్దరు మంత్రులు రాక. జూపల్లి. సీతక్క



ప్రజాగొంతుక. డెస్క్. కామారెడ్డి ప్రతినిధి. నిజాంసాగర్ నిజాంసాగర్: జుక్కల్ నియోజకవర్గానికి ఈనెల 20వ తేదీన మంత్రులు సీతక్క జూపల్లి కృష్ణారావు రానున్నట్లు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పేర్కొన్నారు. పెద్దకొడప్?గల్?లో నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాంసాగర్ ప్రాజెక్టు వద్ద కొనసాగుతున్న పర్యాటక పనుల శంకుస్థాపనతో పాటు పిట్లం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో వారిరువురు పాల్గొంటారని ఆయన వివరించారు. అనంతరం పెద్దకొడప్?గల్?లో బహిరంగ సభలో పాల్గొంటారని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఏర్పాట్లను ఆదివారం పరిశీలించామని ఆయన వివరించారు. ఆయన వెంట పెద్దకొడప్?గల్? కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, నాయకులు మల్లప్పపటేల్ తదితరులున్నారు.”

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిది..



ప్రజా గొంతుక//నర్సాపూర్ ఆగస్టు17//ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధి దారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు,మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్,నర్సింలు, షేక్ హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు

## పలు వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్ నగర్. ప్రజా గొంతుకషాద్‌నగర్ నియోజకవర్గంలో జరిగిన పలు వివాహ వేడుకలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే పలు జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్, కొందుర్గు బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, మహాదేవ్‌పూర్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసి సభ్యులు కట్న రవీందర్, బాల్ రాజ్, యాదయ్య, ఉపసర్పంచ్ రామ్ రెడ్డి, నాయకులు నాగిళ్ల వెంకటేష్, ప్రతాప్ రెడ్డి, దామోదర్ రెడ్డి, గుబ్బ సుదర్శన్, బాల్ రాజ్, సురేష్ గౌడ్, కుమ్మరి కృష్ణ, శ్రీరామ్, రవీందర్ రెడ్డి, రాము, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



## 42% బీసీ రిజర్వేషన్ల కోసం నడిగడ్డ లో మరో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 (ప్రజా గొంతుక ):గద్వాల పట్టణంలోని బిసి టీచర్స్ యూనియన్ ఆఫీసులో 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో చట్టం చేసి అమలు చేయాల్సిందేనని, కేంద్ర ప్రభుత్వాన్ని నలభై రెండు శాతం బీసీ రిజర్వేషన్ల కోసం చట్టం చేసి వెంటనే అమలు చేయాలని, 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ తీర్మానం చేసి 42% బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రానికి ఆమోదం కోసం పంపిన్నారు. బీసీ ప్రధానిగా ఉండి నకేంద్ర ప్రభుత్వం బీసీలను మోసం చేస్తూ 42 శాతం రిజర్వేషన్ల కోసం పార్ల మెంటులో చట్టం చేయకుండా రిజర్వేషన్లకు మతం రంగు పులు ముతున్నదని విమర్శించారు. రిజర్వేషన్లు ఇచ్చేది మత ప్రాతిపాదికన కాదని,వెనుకబడినవర్గాలకుఆర్థిక,రాజకీయ,సామాజిక సమాన అవకాశాలు కల్పన కోసం అన్న అంశాన్ని బిజెపి పక్కన పెడుతుందని విమర్శించారు. విద్య,ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో సమానత్వాన్ని నిరాకరిస్తున్నదని,అందుకే బీజేపీ బీసీ రిజర్వేషన్లను పక్కన పెట్టాలని భావిస్తుందన్నారు, కేవలం తెలంగాణ రాష్ట్రంలో మత ప్రతిపాదికన ప్రజలను విభజించ డం కోసం రిజర్వేషన్లను మతానికి పరిమితం చేస్తున్నారని విమర్శిం చారు. ఎం.వాల్మీకి ,కె. వినోద్ కుమార్ ,నాగర్ దొడ్డి వెంకటరాములు , ఎం మస్తుదన్ బాబు సంకర ప్రభాకర్, గోపాల్ రెడ్డి, ఆర్ మోహన్ సార్, టవర్ మార్బుల్ , కోళ్ల ఉశేన్, రహమతుల్లా, గోపాల్ యాదవ్ , టీచర్ యూనియన్ నాయకులు, బుచ్చన్న సారు , లక్ష్మీనారాయణ సారు, ప్రతాప్ సారు, అడ్వకేట్ దామోదరూ ,బాంషప్ రామకృష్ణ సాధతుల్లా. తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు, గోడ గడియారాలు పంపిణీ చేసిన సొసైటీ చైర్మన్



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మండలం దెందుకూరు గ్రామంలో గ్రామ సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ అధ్యక్షతన రేషన్ కార్డులు మరియు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్రపటం ఉన్న గోడ గడియారాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ నిరంతరాయంగా జరుగుతుందని అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అండగా ఉండాలని రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి అందరు మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖవూట్లరాంబాబు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐతం ప్రసాద్ యడ్లపల్లి సంగయ్య యడ్లపల్లి వీరయ్య కపిల్ వాయికృష్ణ పమిడి కృష్ణ పగిడిపల్లి సంజీవరావు చల్ల రామారావు బాజా నరసింహారావు చల్ల శ్రీనివాసరావు బిట్టు రామారావు మరియు పగిడిపల్లి కిషోర్ కిలారి వెంకటేశ్వరరావు షేక్ హుస్సేన్ పమిడి సూరయ్యగారు ముప్పసాని లక్ష్మణరావు మగినం అప్పారావు దొంగర శ్రీనివాసరావు మరియు తదితరులు పాల్గొన్నారు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్పీని సన్మానించిన ఆలయ కమిటీ



ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు17) సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలోని ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లిని ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్పీ కె,నరసింహ, ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ బైరు వెంకన్న గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు కెక్కిరేణి నాగయ్య గౌడ్, పల్స వెంకన్న గౌడ్ సన్మానించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



## కొత్తకోటలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి మక్తల్:-17-ఆగస్టు-2025శ్రీకృష్ణ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి వాకిటి శ్రీహరికొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీకృష్ణ దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు మరియు మత్స్యశాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారు, స్థానిక శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి గారు ప్రత్యేక పూజలు నిర్వహించి, భగవంతుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తి వాతావరణంలో హారతులు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అనంతరం శ్రీకృష్ణ భక్త బృందం ఆధ్వర్యంలో జరిగిన శోభాయాత్రలో మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి గారు, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి గారు భక్తులతో కలిసి పాల్గొని శ్రీకృష్ణుని జయజయధ్వానాలతో శోభాయాత్రను ఉత్సాహభరితంగా ప్రారంభించారు.



## కళాకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా తెల్లగుర్ల లింగస్వామి

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం నేలకొండపల్లి లోనే శ్రీ సత్యసాయిబాబా మందిరంలో ఖమ్మం జిల్లా కళాకారులందరము సమావేశమై కళాకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా తెల్లగుర్ల లింగస్వామినీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షులు కొమ్ము రామ తమ్మిశెట్టి మమత నంద్యాల వీరభద్రం కోయ వెంకట్ నారాయణ కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా వడ్డే జగన్మోహన్రావు బొడ్డు బొందయ్య పగటి కత్తుల వెంకటేశ్వర్లు తేజ శివాజీ బట్టపూతల ప్రకాశం సహాయ కార్యదర్శులుగా షేక్ ప్రకృతి వాసుదేవ్ తేజావత్ బిక్షం కార్యవర్గ సభ్యులు తేజావత్ బోడి గోరంట్ల శ్రీను మేకల వెంకటేశ్వర్లు కల్లూరు వెంకటాచారి నెమలికొండ వెంకట బాబు తుమ్మలపల్లి అచ్చయ్య గౌరా సలహాదారులు కన్నెకంట అంజయ్య ఏపూరి సత్యనారాయణ గౌరవ అధ్యక్షులుగా చిలకపత్తిని వీరబాబు ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి నిర్వాహకులుగా తునికి పార్టీ లక్ష్మాచారి పాల్గొన్నారు మిగతా హాజరైన సభ్యులు మొక్క సత్యనారాయణ బానోతు పకీరమ్మ గుమ్మ సీతమ్మకోయ వెంకటనారాయణ టి శ్రీనివాసరావు రామ్ లాల్ తెగుళ్ళ ఈశ్వరమ్మ వడ్డె రామారావు దిగుళ్ల సత్యం మొదలగు వారు పాల్గొన్నారు

## సిపిఐ పక్షాన నిలిచేందుకు సిద్ధమవ్వండి



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుబోనకల్లు: త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పక్షాన బరిలో నిలిచేందుకు శ్రేణులు సిద్ధం కావాలని యంగల ఆనంద రావు కోరారు. మండల పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో శాఖ సమావేశం గుడిద సత్యం అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద రావు మాట్లాడుతూ స్థానిక సంస్థలైన ఎంపిటిసి సర్పంచ్ ఎన్నికల్లో అధిక స్థానాలలో పోటీ చేసి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలన్నారు. జడ్పీటీసీ స్థానానికి కలుపుకొని వెళ్లే మిత్ర పక్షానికి గెలుపు లో భాగం అవ్వాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఎర్రజెండా గ్రామగ్రామానికి విస్తరించాలని కోరారు. ఎన్నో బూర్జువా పార్టీలు అధికారం లేకుంటే కనుమరుగు అయ్యాయని అధికారం లేకున్న ప్రజలతో ఉండే పార్టీలు కమ్యూనిస్ట్ పార్టీలే నని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది సిపిఐ మాత్రమేనని సిపిఐ అవసరాన్ని ప్రజలు గుర్తించి కమ్యూనిస్టు పార్టీలో చేరి పనిచేయాలని కోరారు. పార్టీ శ్రేణులు అన్ని గ్రామాలు తిరిగి కొత్త శాఖల ఏర్పాటుకు కృషిచేయాలని కోరారు. రాష్ట్ర మహాసభల అనంతర%శీ% స్థానిక సంస్థల ఎన్నికల పై ఆయా గ్రామాల్లో జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించనున్నట్లు శ్రేణులు కార్యోన్ముఖులు అవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఏలూరి రమేష్ శాఖ కార్యదర్శి గుడిద కృష్ణ వంగాల నరసింహ వంగాల హనుమంతరావు చావా గోపి గుడిద నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# డాక్టర్ రాంప్రసాద్ మృతి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ప్రముఖ డాక్టర్ రాంప్రసాద్ ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందారు.ప్రభుత్వ డాక్టర్ గా సేవలందించి, ఉద్యోగవిరమణ అనంతరం ప్రైవేట్ హాస్పిటల్ ద్వారా ప్రజలకు సేవలందించారు.అయనకు కొడుకు,కూతురు ఇద్దరు సంతానం.వారు డాక్టర్ వృత్తిలో కొనసాగుతున్నారు. డాక్టర్ రాంప్రసాద్ మృతి తీరని లోటు అని ,ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.డాక్టర్ రాంప్రసాద్ ను చివరి సారిగా చూడడానికి వేలాదిగా శ్రేయోభిలాషులు బంధువులు అభిమానులు వేలాదిగా తరలివచ్చి అంతిమ యాత్ర లో పాల్గొని వీడ్కోలు పలికారు.ఆయన చేత వైద్యం పొందిన వారు కన్నీరు మున్నీరుగా



విలపించారు.కొన్ని ఏండ్ల నుండి వైద్య సేవలు పొందన మాకు దిక్కులేకుండా అయ్యిందని విలపించారు.డాక్టర్ రాంప్రసాద్ మృతి మండల చుట్టుముట్టు గ్రామాల ప్రజలకు తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఆయన సొంతం ఊరు చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామంలో వారి కుటుంబ సభ్యులు దహన సంస్కారాలు నిర్వహించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గాలిరవికుమార్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామానికి చెందిన బల్గూరి లక్ష్మయ్య-లక్ష్మమ్మ దంపతుల కుమారుడు శివ గౌడ్-పావని ల వివాహ మహోత్సవం ఆదివారం ధర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ సన్నిధిలోని కూసం ఉపేందర్ రెడ్డి ఫంక్షన్ హాల్ నందు జరిగినది.ఈ వివాహ మహోత్సవానికి గుర్రంపోడు మండల



మాజీ జెడ్పీ టీసీ గాలి రవికుమార్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు అయితగోని శంకర్ గౌడ్,ఆవుల వెంకన్న యాదవ్,కాంగ్రెస్ మండల నాయకులు బల్గూరి నగేష్ గౌడ్,సద్గుణా చారి,శ్రీధర్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీని సన్మానించినఆలయ కమిటీ

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు17) సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలోని ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లిని ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు



నిర్వహించిన డిఎస్పి ప్రసన్నకుమార్, ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ బైరు వెంకన్న గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు కెక్కిరేణి నాగయ్య గౌడ్, పల్స వెంకన్న గౌడ్ సన్మానించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి


(నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:17 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని నిడమనూరు మండలంలో బంటువారి గూడెం నందు కాంగ్రెస్ కార్యకర్తకు గతంలో దెబ్బ తగిలి తలకు లో బ్లడ్ క్లాట్ అవడం వలన ఆపరేషన్ నిమిత్తము ? 100000/-(అక్షరాల ఒక లక్ష రూపాయలు)ఆర్థిక సహాయాన్ని అందజేసిన స్థానిక శాసనసభ్యులు కుందూరు



జయవీర్ రెడ్డి వారి వెంట పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సబ్ స్టేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి

(నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:17నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నిడమనూరుమండలం వేంపాడు గ్రామపంచాయతీ నందు"సబ్ స్టేషన్ప్రారంభోత్సవం" కార్యక్రమంలో గ్రామ ప్రజలు,అధికారులుమరియు మండల నాయకులతో కలిసి సబ్ స్టేషన్ నుప్రారంభించిన



స్థానిక శాసనసభ్యులు కుందూరుజయవీర్ రెడ్డి వారి వెంట పార్టీ నేతలు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు




# బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు అందుకున్న నాలా చెరువునర్సింహా గౌడ్.

ప్రజా గొంతుక న్యూస్ 17 08 2025 మెదక్ జిల్లా వెల్దుర్తి మయూరి ఆర్ట్స్ అధినేత రాధ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అందించే హానరబుల్ ఇండియన్ అవార్డు బెస్ట్ %జ5 అవఌం% జర్నలిస్ట్ అవార్డును మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రం జర్నలిస్ట్ నర్సింహా గౌడ్ లభించింది.ఆదివారం హైదరాబాద్ తెలంగాణ పరిషత్ కళాభవన్ లో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకుని, మయూరి ఆర్ట్స్ అధినేత రాధ ఆధ్వర్యంలో ఇండియన్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఈకార్యక్రమంలో ఈ అవార్డు ను అందజేశారు. గత 10 సంవత్సరాలు గా జర్నలిస్టుగా పనిచేస్తూ ప్రజాసమస్యలపై సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సేవలను గుర్తించి. %ఎ5 అవఌం% జర్నలిస్టుగా పనిచేస్తున్న నర్సింహా గౌడ్ కు ఇండియన్ హనరబుల్ అవార్డును ప్రధానం చేశారు. బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు రావడం సంతోషంగా ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రజాప్రతినిధులు అయనను అభినందించారు. ఈ సందర్బంగా వి5 జర్నలిస్ట్ నర్సింహా గౌడ్ ను అభినదఅందించారు.




# సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి

ఇరుగురాళ్ల భూమేశ్వర్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 17 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలో విస్తృత స్థాయి జిల్లా కార్య కర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో 2 వ సారి ఏకగ్రీవంగా జగిత్యాల జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాళ్ళ భూమేశ్వర్,ను ఎన్నుకోవడం జరిగింది. జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండలం కీచులాటపల్లి గ్రామానికి చెందిన భూమేశ్వర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎ ఐ ఎస్ ఎస్ ఉద్యమంలో పనిచేసి 2 సార్లు ఎ ఐ ఎస్ ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేసినారు అలాగే విద్యార్థి సంఘం నుండి ఎ ఐ వై ఎస్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడి గా 2 సార్లు పనిచేసినారు జిల్లా లో తనదైన ముద్ర వేసుకుని ఉద్యమాల లో పనిచేసినారు ఉమ్మడి జిల్లాలో విద్యార్థి సంఘం లో పనిచేసి విద్యార్థుల సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేయడం జరిగింది యువజన సంఘం లో యువకుల హక్కుల కోసం ఉద్యమించడం జరిగింది అలాగే ఎ ఐ టి యు సి జిల్లా నాయకునిగా కార్మికుల పక్షాన అనేక ఉద్యమాలు పోరాడడం జరిగింది కార్మికులకు అండగా నిలిచి వారికి మనో ధైర్యాన్ని కల్పించడం జరిగింది దానితోపాటే నూతన జిల్లాలు ఏర్పాటు చేయడం భూమేశ్వర్ మాట్లాడుతూ నా సొంత జిల్లా అయిన జగిత్యాల జిల్లాకు రావడం జిల్లాలో కమ్యూనిస్ట్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తు పార్టీలో జిల్లా సహాయ కార్యదర్శి గా 2 వ సారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది జిల్లాలో కమ్యూనిస్ట్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని బడుగు బలహీన వర్గాల ప్రజలు కోసం ఉద్యమిస్తామని నా పైనా నమ్మిక వుంచి 2 వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్న పార్టి నాయకులకు నాయొక్క ధన్యవాదములు నా ఎన్నిక కోసం కృచిచేసిన పార్టీ అగ్రనాయకత్వం సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులుమాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, కి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కలవేని శంకర్, కి పార్టీ నాయకులందరికీ నాయొక్క ధన్యవాదములు. తెలిపారు

# పేటలో ఘనంగా శ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ బోనాలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డ లోని శ్రీ శ్రీ శ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లి కి ఆదివారం వైభవోపేతంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ బూర సుష్మరాణి బాల సైదులు గౌడ్ నివాసం నుండి బోనమెత్తి.. అనంతరం దేవాలయంలో నిర్వహించిన బోనాల



పండుగ వేడుకకు మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షులు బైరు వెంకన్న గౌడ్ సభ్యులు కెక్కిరేణి నాగయ్య గౌడ్, గౌడ పెద్దలు, పూజారులు ఘనస్వాగతం పలికి సన్మానం చేసి సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లి దయతో సూర్యాపేట ప్రజలు సుభిక్షంగా ఉండాలని,పంటలు బాగా పండి,రైతులు అందరూ సుభిక్షంగా ఉండాలని.భక్తులందరూ భక్తిశ్రద్ధతో పండుగను నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్,జిల్లా నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్,పుట్ట కిషోర్,జీడి బిక్షం,ఆకుల లవకుశ,సవరాల సత్యనారాయణ,రాపర్తి శ్రీనివాస్,పల్స వెంకన్న,ఏలుగురి రాంబాబు,కెక్కిరేణి ఆనంద్,రాపర్తి రమేష్, తదితరులు

# ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రాపురం ఆగస్టు 17, రామచంద్రంపురం పరిధిలోని బీహెచ్ఈఎల్,ఓల్డ్ ఎంఏజి లోని రామాలయంలో నిన్న సాయంత్రం ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో, కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యం అతిధులు పవన్ ప్రభూజి వచ్చారు, పవన్ ప్రభూజి ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించామని ఆలయ కమిటీ వారు తెలియజేశారు, కృష్ణాష్టమి వేడుకలు మరియు శ్రీకృష్ణుని భజన కార్యక్రమం కన్నుల పండుగ జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామి వారి యొక్క భజన కార్యక్రమంలో పాల్గొని పునీతులైనరని భక్తులు తెలిపారు, ఈ కార్యక్రమానికి పవన్ ప్రభూతితోపాటు శ్రీకాంత్



శ్రీనివాస్ ధనుంజయ బాబు హరే రామ్ హరే కృష్ణ బృంద ం అందరూ పాల్గొన్నారు, రామాలయం ఆలయం యొక్క ప్రథమ పూజారికి భాస్కరాచార్యులుకి ఇస్కాన్ సమస్త వారు పవన్ ప్రబుజీ చేతులు మీదుగా భాస్కరాచారికి సన్మానం నిర్వహించారు,

# జమ్మికుంట పట్టణంలో అంగరంగ వైభవంగా కనుల పండుగగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ పాల్గొన్నారు ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి / రాజు యాదవ్ కరీంనగర్ జిల్లా విద్యావంతుల ప్రెసిడెంట్ అబ్బరవేనరాజు యాదవ్ ఆధ్వర్యంలోశనివారం రోజున శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలో ఉట్టిగొట్టే కార్యక్రమం నిర్వహించారు ఉట్టి కొట్టిన వారికి 10116లు జమ్మికుంట సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ గారి ఆధ్వర్యంలో బహుమానం ఇవ్వడం జరిగింది శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాజు యాదవ్ మాట్లాడుతూ



శ్రీకృష్ణుడు లోకకళ్యాణం కోసం భూమి పై అవతరించిన శ్రీమన్నారాయణ సమస్త విశ్వాన్ని తన చిన్ని నోరులో చూపించిన చిన్ని కృష్ణుడు అని అన్నారు అదేవిధంగా పాండవుల పక్షాన నిలిచి దుష్ట శిక్షణ సృష్టి సంరక్షణ గావించిన ధర్మసంస్థాపన కుడు అని కొనియాడారు భగవద్గీతతో జగత్తుకు జ్ఞానాన్ని అందించిన గొప్ప గీతకారుడు శ్రీకృష్ణ పరమాత్ముడు అని తెలిపారు శ్రీకృష్ణ భగవానుడు మానవాళికి మార్గదర్శకుడని ఆయన ప్రబోధించిన గీత సారాంశం అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల మండల స్థాయి నాయకులు మరియు యాదవ సంఘం నాయకులుపులవేనా పోషమల్లు దొంతరవేణ రమేష్ చిన్నాల ఐలయ్య యాదవ్ తదితర నాయకులు అందరూ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినజమ్మికుంట పట్టణ ప్రజలకు మరియు జమ్మికుంట పట్టణ మండల స్థాయి నాయకుల అందరికీ నా యొక్క కృతజ్ఞతలు

# మధిర ఎంప్లాయిస్ కాలనీలో అండర్ డ్రైనేజీ పనుల వల్ల ప్రజలకు ఇబ్బందులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మున్సిపాలిటీలో అండర్ డ్రైనేజీ అసంపూర్తి పనుల వలన ఇబ్బంది పడుతున్న ఎంప్లాయిస్ కాలనీ వాసులు. కాలనీ ప్రజలు గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన వర్షపు నీరు ఎటువైపు పోయే పరిస్థితి లేక నీరు నిల్వ ఉండటం వలన దోమలు తయారై రోగాల బారిన పడుతున్నారు. కాలనీలో రోడ్డు బురద వలన గుంటలు ఏర్పడటంతో వాటర్ క్యాన్లు ఆటోలు మరియు గ్యాస్ ఆటోలు లోపలికి రాలేకపోవడం వలన ఆడవాళ్ళు తీవ్రఇబ్బంది పడుతున్నారు. ఈ విషయంపై మున్సిపాలిటీ అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కాలనీ ప్రజలు కోరుతున్నరు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం18 ఆగస్ట్ 2025

# తెలంగాణ ఎరుకల సంఘం కుర్రు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గావెలుగు శంకర్



ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బొల్లారం గ్రామానికి చెందిన వెలుగు శంకర్ నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూతాడి రాములు ప్రధాన కార్యదర్శి గోపాల్ తెలిపారు ఆదివారం సంఘ కార్యాలయంలో శంకరును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలిపారు సంఘం బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు సంఘం వ్యవస్థాపకులు మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి వివాహ వేడుకల్లో హాజరైన దుగ్గొండి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఓలిగే నర్సింగరావు



ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి హైదరాబాద్ జిఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు వివాహం వేడుక జరిగింది ఈ కార్యక్రమంలోమండల యూత్ నాయకులు కొరకల ప్రశాంత్ కొలుగూరి సుమంత్ లడే పవన్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ఆగని సారా దందా పట్టుకున్న ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 17 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపల్లి మండలం నల్లగుట్టకు చెందిన ఒక వ్యక్తి గుడుంబా అమ్ముతున్నాడని సమాచారం మేరకు, గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి అనుమానస్పదం గల ఇంట్లో తనిఖీ చేయగా, ఐదు లీటర్ల గుడుంబా దొరికినది. అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది. ఇట్టి సందర్భంగా ఎస్ఐ గారు మాట్లాడుతూ గొల్లపల్లి మండల కేంద్రంలో గల గ్రామాల్లో ప్రభుత్వం నిషేధించిన గుడుంబను అమ్మడం, తయారు చేయడం, రవాణా చేయడం చట్టరీత్యా నేరం, కాబట్టి ఇలాంటి కార్యకలాపాల్లో పాలుపంచుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతుందని తెలియజేస్తూ, గుడుంబా ఎవరైనా అమ్మితే వారి వివరాలను పోలీస్ వారికి చెప్ప గలరని తెలిపారు




# కొన్నే రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

ఆగస్టు 17, ప్రజా గొంతుక న్యూస్, బచ్చన్నపేట : బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామంలో శ్రావణమాస బోనాల కార్యక్రమంలో భాగంగా కొన్నె రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉన్న అమ్మవార్లకు మహిళలు భక్తిశ్రద్ధలతో డప్పుల మోతలతో, సామూహికంగా బోనాలు నైవేద్యంగా సమర్పించారు. అమ్మవార్ల కృపాకటాక్షాలు ప్రజలందరూ పై ఉండాలని ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం కుల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# చలో గాంధీ భవన్ సెప్టెంబర్ 12

మున్నూరుకాపు సంఘం తెలంగాణ మరియు మున్నూరుకాపు యువత రాష్ట్ర కమిటీ కీలక సమావేశంలో మున్నూరు కాపుల డిమాండ్లు మున్నూరుకాపు కార్పొరేషన్ విధివిధానాలు బడ్జెట్ వెంటనే ప్రకటించాలి మంత్రివర్గంలో మున్నూరుకాపు బిడ్డకి అవకాశం కల్పించాలి



ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ ఈ రోజు మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు మున్నూరుకాపు యువత రాష్ట్ర కమిటీ సభ్యులు మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వనమాల ప్రవీణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అత్యవసర రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. గత రెండు సంవత్సరాలు కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరుకాపు కార్పొరేషన్ విధివిధానాలు బడ్జెట్ విషయంలో పైన అలాగే మున్నూరు కాబిడ్డకి మంత్రివర్గంలో అవకాశం కల్పించడంలో నిర్లక్ష్యం గా వివరిస్తున్న తీరు పైన 45 లక్షల మంది ఉన్న మున్నూరుకాపు సమాజం తీవ్ర ఆగ్రహంతో ఉందని తక్షణమే మంత్రివర్గంలోకి మున్నూరు కాపు బిడ్డకి అవకాశం కల్పించాలి. కార్పోరేషన్ విధివిధానాలు రెండు వేల కోట్లతో బడ్జెట్ను విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చలో గాంధీ భవన్ అని కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర కమిటీ సభ్యులు ముందు ఈ చలో గాంధీ భవన్ కార్యక్రమాన్ని పెట్టడం జరిగింది. సభ్యులు కొన్ని అనుమానాన్ని నివృత్తి చేస్తూ సభ్యులందరూ ఒక తాటిపైకి వచ్చి చలో గాంధీ భవన్ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 12 ఆదివారం రోజు పెద్ద సంఖ్యలో మున్నూరుకాపు కుల బంధువులు పాల్గొనే విధంగా చూసి ఈ చలో గాంధీ భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి రాష్ట్ర కమిటీ సభ్యులందరూ తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ పటేల్ గారు మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ శ్రీచింతపండు మహేందర్ పటేల్ గారు మున్నూరు కాపు యువత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ యదా క్రాంతి పటేల్. మున్నూరు కాపు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ చామల లవకుమార్ పటేల్ గారు. మున్నూరు కాపు యువత గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మామిడాల బాలకృష్ణ పటేల్ గారు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్రం సంజీవ్ పటేల్ గారు. మున్నూరుకాపు యువత రాష్ట్ర కార్యదర్శులు శ్రీ డోంగ్లీ శ్రీనివాస్ పటేల్ గారు. మున్నూరు కాపు మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి కొండపల్లి రజిత పటేల్ గారుమున్నూరుకాపు యువత రాష్ట్ర కార్యదర్శు లు శ్రీ ఏనాపోతుల శ్రీనివాస్ పటేల్ గారు. శ్రీ పెద్దపోతన్న గారి రాము పటేల్ గారు. శ్రీ ఆశవేని తిరుపతి పటేల్ గారు. మున్నూరు కాపు సంఘం తెలంగాణ గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు శ్రీ గర్నా మోహన్ పటేల్ గారు పాల్గొన్నారు. మున్నూరు కాపు సంఘం తెలంగాణ మరియు మున్నూరు కాపు యువత రాష్ట్ర కార్యాలయం హైదరాబాద్



# ఆడబిడ్డ వివాహానికి పుస్తే మెట్టెలు అందజేత

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం మండలంలోని కేసిరెడ్డిపల్లె గ్రామంలో తాళ్లపల్లి సుజాత, బిక్షపతి గౌడ్ కుమార్తె వివాహానికి గ్రామ మాజీ సర్పంచ్ మరియు జనగామ మాజీ కౌన్సిలర్ దివ్య అరవింద్ రెడ్డి పుస్తె మట్టలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ అరవింద్ రెడ్డి మాట్లాడుతూ తన సొంత గ్రామంలో గత పది సంవత్సరాల నుంచి పేదింటి బిడ్డలకు పుస్తె మట్టలు ఇస్తున్నామని తెలియజేశారు. పేదలకు సేవ చేయడం చాలా సంతోషంగా ఉంటుందని తెలియజేశారు. తమ కుమార్తె వివాహానికి పుస్తె మట్టెలు అందజేసిన దివ్య అరవింద్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎడబోయిన అజయ్ రెడ్డి, కందారపు రాజమౌళి, పోతుల ఆంజనేయులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# పెద్ద తాండలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

ప్రజా గొంతుక, మల్దకల్ జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని పెద్ద తాండ గ్రామపంచాయతీ నందు శ్రీకృష్ణ జన్మా ష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు , శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకకు తెలంగాణ రాష్ట్ర ఎస్టీ రైతు సంఘం నెంబర్ మాజీ ఎమ్మెల్సీ రాములు పాల్గొన్నారు ఈ సందర్భంగా పెద్ద తాండ గ్రామపంచాయతీ నందు ఏర్పాటుచేసిన శ్రీ కృష్ణ ప్రతిమను ఊరేగింపు ఏర్పాటుచేశారు ఊరేగింపు కార్యక్రమంలో పెద్ద తాండ్ర గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ తాన్యానాయక్ ఎంపీడీవో జయరాంనాయక్ కలిసి తెలంగాణ రాష్ట్ర ఎస్టి కమిషన్ రైతు సంఘం నెంబర్ ఎమ్మెల్సీ రాములుకి సన్మానం చేశారు. ఎమ్మెల్సీ రాములు శ్రీకృష్ణ ప్రతిమకు పూజ చేశారు శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రాముఖ్యత ఏమిటంటే శ్రీకృష్ణుని పుట్టినరోజుగా జరుపుకుంటారు ఎవరైతే నిజమైన హృదయంతో దేవుని నామాన్ని జపిస్తారో దేవుడు వారి కష్టాలన్నిటిని తొలగిస్తాడని ఎల్లప్పుడూ వారిపై తన అనంతమైన ఆశీర్వాదాలును ఉంచుతాడని చెబుతారు భగవంతుడిని ప్రసన్నం చేసుకోవడానికి అతన్ని అందంగా అలంకరించి ఉయ్యాల మీద ఊరేగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్టి రైతు కమిషన్ నెంబర్ మాజీఎమ్మెల్సీ రాములు . పెద్దతండా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ తాన్యానాయక్ ఎంపీడీవో జయరాం నాయక్ శ్రీకృష్ణుని భక్తులు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి దీవెనలు ప్రజలందరి పై ఉండాలి

## ఘనంగా పురగిరి క్షత్రియ పెరిక సంఘం బోనాల పండుగ...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం పోచమ్మ అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరి పై ఎల్లవేళలా ఉండాలని పురగిరి క్షత్రియ పెరిక సంఘం అధ్యక్షుడు దాచేపల్లి మల్లేశం అన్నారు. ఆదివారం బచ్చన్నపేట మండల కేంద్రంలో శివ సత్తుల నృత్యాలతో, మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ చల్లని తల్లి ఆశీస్సులు ఉండాలని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రతి ఏడాది ఘనంగా పెద్ద ఎత్తున బోనాలతో అమ్మవారి దర్శనానికి వస్తున్నట్లు తెలిపారు. బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తితో అమ్మవారికి బోనాలు పట్టువస్త్రాలు మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పురగిరి క్షత్రియ పెరిక సంఘం నాయకులు, మహిళలు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.